ప్రతి మహిళకూ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి



నవతెలంగాణ- నల్లగొండ టౌన్

ప్రతి మహిళకూ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ కోరారు. బుధవారం మండలంలోని జీకే అన్నారంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళల సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వడం లేదని, అధిక వడ్డీ వసూలు చేస్తున్నారని అన్నారు. పొదుపు సంఘాల మహిళల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం మార్చి4న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
గురువారం ఫిబ్రవరి 29, 2024 www.navatelangana.com

బాధితునికి సెల్ ఫోను అప్పగింత

నవ తెలంగాణ- కొండమల్లేపల్లి



జనవరి 7న రంగారెడ్డి జిల్లా మంచాల మండలానికి చెందినటువంటి తిమ్మగళ్ళ రాములు కొండమల్లేపల్లి పశువుల సంతకు రాగా తన సెల్‌ఫోన్ పోయింది. వెంటనే బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన పోలీసులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి సీఈఐఆర్ అనే యాప్ ద్వారా పోయిన సెల్ ఫోను యాప్ ద్వారా పట్టుకొని దొరికిన వ్యక్తి నుంచి ఫోను రికవరీ చేసి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై రామ్మూర్తి ,ఐడిపాటి సిబ్బంది హేము నాయక్ బాధితుడు తిమ్మ గళ్ళ రాములుకి ఫోను అప్పగించారు. ఈ సందర్భంగా బాధితుడు ఎస్సై రామ్మూర్తికి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

నిమిషం నిబంధనతో 11మందికి అనుమతి నిరాకరణ

నవతెలంగాణ -మిర్యాలగూడ



దేవరకొండలో..

బుధవారం ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 11 మంది విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా రావడంతో అధికారులు అనుమతించలేదు. దీంతో విద్యార్థులు వెనుదిరిగి వెళ్లిపోయారు. నాగార్జునసాగర్‌లో ఐదుగురు, మిర్యాలగూడలో ముగ్గురు, హాలియాలో ముగ్గురు విద్యార్థులు ఆలస్యంగా పళ్లా కేంద్రానికి చేరుకోగా అధికారులు పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 14944 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 892 మంది గైర్హాజరు కావడంతో 14252 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.. ప్రభుత్వం విధించిన నిమిషం నిబంధన కారణంగా బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష రాసేందుకు వచ్చిన ముగ్గురు విద్యార్థులను చీఫ్ సూపరింటెండెంట్ వెంకటరమణ అనుమతి నిరాకరించి వెనక్కి పంపించారు. పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు, ఒక విద్యార్థిని పరీక్ష సమయం దాటిన పది నిమిషాల తరువాత పరీక్షా కేంద్రానికి చేరుకోగా పరీక్ష రాసేందుకు అనుమతి నిరాకరించడంతో ముగ్గురు వెనుదిరిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ వెంకటరమణ మాట్లాడుతూ పరీక్షా సమయం దాటడంతో విద్యార్థులకు అప్పటికే గైర్హాజరు వేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధన ప్రకారం నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించేది లేదని అన్నారు. విద్యార్థులు పరీక్షా సమయం కంటే ముందుగానే సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

దేవరకొండ : స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు పరీక్షకు ముగ్గురు విద్యార్థులు నిమిషం ఆలస్యంగా రావడంతో కళాశాల లోపలికి అనుమతించలేదు. విద్యార్థులు చీఫ్ సూపరింటెండెంట్‌ను ,డిఓ లను బతిమిలాడిన పరీక్ష సెంటర్ లోనికి అనుమతించ లేదని వాపోయారు. మారుమూల ప్రాంతంలో సమయానికి బస్సులు రాక ,వాహనాలు లేకపోవడంతో ఆలస్యమైందని విద్యార్థులు వాపోయారు. విద్యార్థులు చుట్టుపక్కల ఉన్నటువంటి ఆటోలను, బైకులను మాట్లాడుకుని పరీక్షా కేంద్రం వద్దకు రావడానికి నిమిషం ఆలస్యమైందని, దీంతో చీఫ్ సూపరింటెండెంట్ పరీక్ష హాల్లోనికి అనుమతించలేదన్నారు. విద్యార్థులు చేసేదేమీ లేక తిరిగి ఇంటికి వెళ్లి పోయారు.

నాగార్జునసాగర్ : ఇంటర్ పరీక్షలు నాగార్జునసాగర్ హిల్ కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను అధికారులు వెనక్కి పంపారు.నిమిషం ఆలస్యం అయితే అనుమతించమని అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో బుధవారం నాగార్జునసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5గురు విద్యార్థులు 5నిమిషాలు ఆలస్యంగా రావడంతో అధికారురు పరీక్ష సెంటర్ లోకి అనుమతించలేదు. సెంటర్ గేట్లను మూసివేయడం జరిగింది. దీంతో ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు పరీక్ష రాయలేక వెనుదిరిగిపోయారు.

మొదటి సంవత్సరం పరీక్షకు 692 మంది విద్యార్థుల గైర్హాజరు

నల్గొండ కలెక్టరేట్ : ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పరీక్షకు జిల్లా వ్యాప్తంగా జనరల్ కోర్సు కు సంబంధించి 12714, ఒకేషనల్ కు సంబంధించి 2230,మొత్తం 14944 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా జనరల్ కోసం విద్యార్థులు 12235 మంది, ఒకేషనల్ కోర్సు కు సంబంధించి 20 17 మంది, మొత్తం 14252 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 692 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అందులో జనరల్ విద్యార్థులు 479 మంది, ఒకేషనల్ కోర్స్ విద్యార్థులు 213 మంది ఉన్నారు.

కొండమల్లేపల్లి : ఇంటర్ పరీక్షలను పకడ్బంధంగా నిర్వహించాలనీ సి ఎస్ వాసు రామ్ అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలో నిర్వహించేటటువంటి పరీక్ష కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మాస్‌కాపీంగ్ కు పాల్పడకుండా ప్రశాంతంగా పరీక్షలు జరిగే విధంగా చూడాలన్నారు. పరీక్ష సమయానికి ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు రావాలన్నారు. ఆయన వెంట డి ఓ రాజు, ఎస్సై రామ్మూర్తి ,సిట్టింగ్ స్క్వాడ్ శంకర్, దుండిగల్ల అశోక్ ,గోవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నార్కట్ పల్లి : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల చిన్నారాంపురం బాలికల గురుకుల పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 170 మంది విద్యార్థులకు 8 మంది వైరాజరైనట్లు ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ పేర్కొన్నారు అదేవిధంగా బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో 859 మంది విద్యార్థులకు 17 మంది విద్యార్థులు గైర్హాజర్ ఐ నట్లు కళాశాల ప్రిన్సిపల్ టి రమ పేర్కొన్నారు.

నాంపల్లి : బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరపు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ (సి ఎస్)ఈ.రజినీకాంత్, డిపార్మెంటల్ ఆఫీసర్ (డివో)ఈ.సంపత్ రావులు తెలిపారు. మొదటిరోజు జరిగిన తెలుగు, సంస్కృతం, ఉర్దూ, అరబిక్ పరీక్షలకు 388 మంది హాజరు కావాల్సి ఉండగా, 373 మంది హాజరయ్యారు. మొదటి రోజు పరీక్షకు సెట్ 'ఏ' ప్రశ్నాపత్రాన్ని ఎంపిక చేశారు.

నందికొండ చైర్మెన్ పీఠం ఎవర్ని వరించునో..?

- వైస్ చైర్మెన్‌కు తగ్గని పోటీ
- ఎన్నిక తేదీ కోసం ఎదురు చూపు
- పార్టీలకతీతంగా చైర్మెన్ ఎన్నిక జరగనుందా..?
- బీఆర్ఎస్ కౌన్సిలర్‌కు గాలం వేస్తున్న కాంగ్రెస్
- ఇద్దరి మధ్యనే తీవ్రపోటీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీలో చైర్మెన్ , వైస్ చైర్మెన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస పరీక్షలో నెగ్గడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి. నందికొండలో ఈ నెల 15న అవిశ్వాస తీర్మానం చేశారు. నందికొండలో అవిశ్వాస తీర్మానం నెగ్గిన కారణంగా మున్సిపల్ చైర్‌పర్సన్ అనూష రెడ్డి, వైస్ చైర్మెన్ మంద రఘువీర్(బిన్నీ) పదవీచ్యుతులు కాగా వారి స్థానంలో కొత్తవారిని ఎన్ను కోవాల్సి ఉంది. నందికొండ మున్సిపల్ చైర్మెన్ వైస్ చైర్మెన్ పదవులను దక్కించుకునేందుకు కౌన్సిలర్ లు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. కౌన్సిల్‌లో బీఆర్ఎస్‌కు మెజార్టీ ఉన్నప్పటికీ చైర్మెన్ అభ్యర్థి విషయంలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఇక కాంగ్రెస్‌కు అవసరమైన సంఖ్యా బలం లేనప్పటికీ బీఆర్ఎస్ కౌన్సిలర్ల మద్దతు కోసం మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవుల కోసం పార్టీలకతీతంగా ఓటింగ్ నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. నూతన చైర్మెన్ ఎన్నిక కోసం ఎన్నిక గడువు ఎప్పుడు వస్తుందోనని ఆశావాహుల ఎదురు చూపు. నందికొండ మున్సిపాలిటీ పీఠం అధిష్టించేది ఎవరనేది ప్రజల్లో ఆసక్తిని నెలకొంది.

కౌన్సిలర్లు శిరీష,అన్నపూర్ణ మధ్య నువ్వానేనా అనే రీతిలో పోటీ...

నందికొండ మున్సిపాలిటీలో మొత్తం 11 మంది కౌన్సిలర్లు ఉన్నారు.ఇందులో 9 మంది సభ్యులు.. చైర్మెన్ , వైస్ చైర్మెన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మూకుమ్మడిగా మద్దతు ప్రకటించారు. అయితే చైర్మెన్ వైస్‌చైర్మెన్‌లను పదవి నుండి దించడంలో కీలక పాత్ర పోషించిన కౌన్సిలర్‌లు ప్రస్తుతం చైర్మెన్ పదవి కోసం తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు. బీఆర్ఎస్‌కు కౌన్సిల్‌లో పూర్తిస్థాయి మెజార్టీ ఉన్నప్పటికీ చైర్మెన్ అభ్యర్థి విషయంలో ఏకాభిప్రాయం కోసం మంతనాలు సాగిస్తున్నారు.నందికొండ చైర్మెన్ పీఠం జనరల్ మహిళ రిజర్వుడు కావడంతో మహిళ కౌన్సిలర్లు అయిన తిరుమల కొండ అన్నపూర్ణ,శిరీష మోహన్ నాయక్, నిమ్మల ఇందిరా,ఆదాసు నాగ రాణి లు పోటీ పడుతున్నారు.అందులో ముఖ్యంగా 3వ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్,8వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ మధ్య పోటీ తీవ్రంగా ఉండబోతోందని విశ్లేషకుల మాట.దళిత గిరిజన మహిళ అయిన 3వ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ స్థానికంగా ఉంటూ ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడంలో ముందుంటారని గతంలో వార్డు అభివృద్ధి కోసం సొంత పార్టీ ఎమ్మెల్యే తో విభేదించి వార్డును అభివృద్ధి పథంలో నడిపించారని అలాంటి వ్యక్తికి చైర్మెన్ చేస్తే బాగుంటుందని చర్చించుకుంటున్నారు. అదేవిధంగా నందికొండ 8వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ చైర్మెన్ పదవిపై ఆసక్తి చూపడంతో తీవ్ర పోటీ నేలకొంది. అన్నపూర్ణ తండ్రి 10వ వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ మోహన్ రావుకు నందికొండలో మంచి పట్టుంది.ఆపదలో ఉన్న శత్రువునైనా సహాయం చేసే వ్యక్తిగా మంచి పేరుంది. నందికొండ పరిధిలోని ప్రజలకు ఆయన సుపరిచితుడు. ఆపదలో ఉన్న వారికి కాదనకుండా తమకు తోచిన సాయం చేయడంలో తండ్రి మోహన్ రావుతో పాటు అన్నపూర్ణ ముందుంటారని స్థానిక ప్రజల నుండి వినిపిస్తున్న మాట.అవిశ్వాసం అనంతరం జరిగే చైర్మెన్ ఎన్నిక రసవత్తరంగా వుండే అవకాశం ఉంది.వైస్ చైర్మెన్‌కు అదే స్థాయిలో పోటీ ఉండబోతుంది. నందికొండ మున్సిపాలిటీ పరిధిలో పైలాన్,హిల్ కాలనీ రెండు కాలనిలు ఉంటే హిల్ కాలనీకి చైర్మెన్ పీఠం దక్కితే పైలాన్ కాలానికి వైస్ చైర్మెన్ ఇచ్చే అవకాశం ఉంది. ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారా లేదా పార్టీలకు అతీతంగా నూతన చైర్మెన్ ,వైస్ చైర్మెన్‌ను ఎన్నుకుంటారా అనేది తేలాలంటే మరికొద్దిరోజులు వేచి చూడక తప్పదు.

చైర్మెన్ ఎన్నిక తేదీకోసం ఎదురుచూపులు

ఫిబ్రవరి 15వ తేదీన అవిశ్వాస తీర్మానం నెగ్గిన అనంతరం నూతన చైర్మెన్ ఎన్నిక కోసం ఎన్నికల సంఘం ఇంకా తేదీని ప్రకటించలేదు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణంలోనైనా వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోచైర్మెన్ ఎన్నిక తేదీ ఎప్పుడొస్తుందోనని కౌన్సిలర్లు ఎదురు చూస్తున్నారు. మొత్తానికి నందికొండ మున్సిపాలిటీలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

కల్లుగీత కార్మికులకిచ్చిన హామీలను అమలు చేయాలి

- తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలోజిల్లాస్థాయిచైతన్య సభలునల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్లోఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కల్లుగీత కార్మికులకుఎన్నికల ప్రణాళికలోఇచ్చిన హామీలు అమలు చేయాలని,రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలుకల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. తాటి చెట్టుఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాది కుటుంబాలు రోడ్డున పడ్డారని,గీత కార్మికులను కాపాడవలసిన బాధ్యతప్రభుత్వానికి ఉందని,తక్షణమే ప్రభుత్వం గీత కార్మికులకు సేఫ్టీ మోకులు ఇవ్వాలని కోరారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరిగి భూములకుధరలు పెరగడంతో తాటి ఈత చెట్లను నరికి వేస్తున్నారని, రోజురోజుకు వనాలు తరిగిపోతు న్నాయన్నారు. ప్రమాదానికి గురైచనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు విధానం తొలగించాలని, గీత కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి చేయూత పథకం ద్వారా 4000 ఇవ్వాలని అన్నారు. నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ప్రతి జిల్లా కేంద్రంలో నెలకొల్పాలని, గౌడ యువతీ యువకులకు ఉపాధిఅవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్,తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, వృత్తి



సంఘాల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న గౌడ్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామన గుండ్ల అచ్చాలు, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘంరాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్ గౌడ్, వేములకొండ పుల్లయ్య, కల్లుగీత కార్మిక సంఘంజిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి నకిరే కంటి లాలయ్య గౌడ్, అయిత గోని మల్లేష్ గౌడ్, నేలపట్ల నరసింహ, వనం లింగయ్య, కట్టం యాదగిరి, కాసాని సత్తయ్య, దండెం పల్లి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

వసంతచారి వర్ధంతి

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మొక్కురోజు వసంతా చారి 5వ వర్ధంతిని బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఆయన స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,వసంత చారి సతీమణి బుచ్చమ్మ,మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు,మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, మైల సత్తయ్య,ఉప్పునూతల వెంకటయ్య, మునుగోడు మండల సహాయ కార్యదర్శి ముత్యాలు, ముత్యాలు, కృష్ణయ్య,నామ సైదులు పాల్గొన్నారు.



స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ -చిట్యాల టౌన్

మండలంలోని ఉరుమడ్ల ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.. ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి కృష్ణమూర్తి , ఉపాధ్యాయులు ,బి యాదయ్య, వి.రామ్మూర్తి పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సీ స్టడీ సర్కిల్స్‌లో గ్రూప్-వన్, బ్యాంకింగ్, అర్ అర్ బి, ఎస్ఎస్‌సీ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల చే భర్తీ చేయబడే ఇతర ఉద్యోగాల పోటీపరీక్షల శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నల్గొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ జిల్లాకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. నోటిఫికేషన్ గడువు మార్చి 6 వరకు ఉందని, స్టడీ సర్కిల్ వెబ్‌సైట్ http://tsstudycircle.co.in నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఇంటర్ పరీక్షల్లో నిమిషం నిబంధన ఎత్తేయాలి

- ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

ఇంటర్ పరీక్షల్లో నిమిషం నిబంధనను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.నిమిషం నిబంధన తో విద్యార్థుల సంవత్సరం చదువులు బూడిదలో పోసిన పన్నీరు లా మారుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మిర్యాలగూడ, దేవరకొండ కోన్ని ప్రాంతాలలో విద్యార్థులు పరీక్షలకు దూరమయ్యారని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యం తో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు సమయానికి బస్సులు రాక విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడి పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థుల జీవితంలో నీళ్ళు పోయడం చాలా దారుణమన్నారు. ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన ఆలోచించి తక్షణమే ఇంటర్ బోర్డు ఉన్నతాధికారుల లతో మాట్లాడి నిమిషం నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. .తక్షణమే నిమిషం నిబంధనను ఎత్తివేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు నివ్వడం జరుగుతుందని హెచ్చరించారు.

దేవరకొండ : ఇంటర్మీడియట్ పరీక్షలలో నిమిషం నిబంధనను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక బాలికల జూనియర్ కళాశాల ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ



దేవరకొండ

నిమిషం నిబంధన తో విద్యార్థుల సంవత్సరం చదువులు బూడిదలో పోసిన పన్నీరులా మారుతున్నాయన్నారు. తక్షణమే నిమిషం నిబంధనను ఎత్తివేయాలని ,లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వేంకటేష్, నవీన్,రాజేష్,మనిషా,సాయి కల్పన తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : నిమిషం నిబంధన తో విద్యార్థుల సంవత్సరం చదువులు బూడిదలో పోసిన పన్నీరు లా మారుతున్నాయని ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారంస్థానికంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థులు సంవత్సరం పాటు ఎంతో కష్టపడి చదివి చివరి క్షణంలో నిమిషం నిబంధన వల్ల పరీక్షలకు దూరమయ్యారన్నారు. వెంటనే నిమిషం నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ నాయకులు వదూద్ శివ ముని పాల్గొన్నారు

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

నవతెలంగాణ - నాంపల్లి

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలంలోని పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ తార్నాక, హైదరాబాద్ కు చెందిన సైంటిస్టులు పాల్గొని విజ్ఞాన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ ఎస్.లింగయ్య, సీనియర్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్. సుధాకర్, సీనియర్ టెక్నీషియన్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సురేందర్ రెడ్డి పాఠశాల సిబ్బందితో కలిసి సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిత్యం మనం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కనుగొనడం, జరుగుతున్న ప్రతికూల సంఘటనలకు అనుకూల ఫలాలను అన్వేషించడమే విజ్ఞానమన్నారు. ఈ సందర్భంగా ఐఐసిటి పిహెచ్డి విద్యార్థులచే మైక్రోస్కోప్, చెత్త నుండి ఎనర్జీ ఉత్పత్తి చేసే విధానాన్ని, నిరుపయోగ ప్లాస్టిక్ వస్తువుల నుండి ఆయిల్, గ్యాస్ తయారుచేసే విధానాలను, ప్యూరిఫైడ్ వాటర్ తయారీ, రైతులు క్రిమిసంహారక మందులు వాడడం వల్ల జరుగుతున్న దుష్పరిణామాలు, వాటిని ఎదుర్కోవడానికి అవలంబించాల్సిన పద్ధతులను వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్క యుగంధర్, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు రంజాన్, రోమన్, నీలిమ, సంధ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శంకరయ్య, జూనియర్ అసిస్టెంట్ గిరిజ, ఆర్ పి సత్యవతి, ఇతర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హాలియా : మండలంలోని చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ కు సంబంధించిన క్విజ్ పోటీలు, వక్తృత్వ , వ్యాసరచన, సైన్స్ రంగోలీ పోటీలను నిర్వహించారు.అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన వారికి ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆకురాతి అమృతయ్య, మందా సైదులు రావు గౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్యా సునీత, గారపాటి శ్యామలదేవి, తీగల మల్లికార్జున్, కోరేపాక చంద్రకళ, మరియు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల టౌన్ : మున్సిపాలిటీ కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరిగింది. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రయోగాలను తయారు చేశారు. తయారుచేసిన పరికరాలను పాఠశాల ఆవరణలో ప్రదర్శనకు ఉంచారు. పాఠశాల కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్ సైన్స్ ప్రయోగాలను తయారుచేసిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పెద్ది నరేందర్, డైరెక్టర్ బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం నమ్ముల ఆనంద్ కుమార్, బత్తుల కన్నయ్య, పెద్ది పద్మ, షమీమున్నిసా బేగం, యాకారి యాదయ్య, ఎస్ జ్యోతి, స్వాతి, సుధారాణి, ధనలక్ష్మి, రమాదేవి, జుబేదా, ఆసియా, మౌనిక, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : జాతీయ సైన్స్ డే సందర్భంగా బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందినవిద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ ప్రదర్శనలను తిలకించారు.



నాంపల్లి

ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీడీవో శ్రీరామ్ రెడ్డి హాజరై సైన్స్ ప్రదర్శనను తిలకించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు, సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనయ్య, కొర్ర లోకియా నాయక్, జనార్ధన్ రెడ్డి, చంద్రయ్య, జగదీష్ ,దేవకుమార్ ,నల్ల నరసింహ, శ్రీపతిరావు, సైదా నాయక్, అశోక్ కుమార్, కలమ్మ నీరజ ,లక్ష్మి , హేబినైజర్, ఉమామహేశ్వరి, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : స్థానిక ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. రామరాజు మాట్లాడుతూ దేశీయ వస్తు వినియోగ ప్రాధాన్యత, సైన్స్ అవశ్యకతను, కొత్త ఆవిష్కరణల విశిష్టతను వివరించారు . ఈ కార్యక్రమంలో జి. లింగారెడ్డి, ఎస్ కే. ఆరిఫా ,జి .కోటయ్య, వెంకటేష్ ,కళాశాల అధ్యాపక, అధ్యాపక సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : విజ్ఞాన శాస్త్ర ఆవిష్కరణలు మానవమనగడకు ఉపయోగపడేలా ఉండాలని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కే. నరసింహ అన్నారు.బుధవారంప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ (డైట్)లో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ సందర్భంగా సైన్స్ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ,కీ నోట్ స్పీకర్ గా హాజరైన ఎన్జీ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. అంతటి శ్రీనివాసులుతో కలిసి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం విదార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ఇలాంటి సెమినార్లు ఉపయోగపడతాయన్నారు. ముఖ్యంగా డైట్ లో అభ్యసిస్తున్న ఛాత్రోపాధ్యాయులకు సెమినార్లు వృత్తిపరమైన అభివృద్ధికి కారణమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె. నరేందర్ రెడ్డి, డా.టి.భానుప్రకాశ్ గౌడ్, జీ. శౌరి రెడ్డి, కె.శ్రీనివాస్ రెడ్డి, కె.నారాయణమ్మ, శ్రీదేవి, రాధ, శ్రీకాంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక నమూనాలను ప్రదర్శించారు. అనంతరం సీవీ రామన్ చిత్రపటానికి హెచ్ఎంమహమ్మద్ అబ్బాస్ అలీ, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సీవీ రామన్ గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అబ్బాస్ అలీమాట్లాడారు. ఈ కార్యక్రమాలను సైన్స్ ఉపాధ్యాయులు మునీశ్వరి, అంకిరెడ్డి, చంద్రకళ , శ్రీనివాసరావు లు పోటీలు నిర్వహించినారు. ప్రతిభకనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈకార్యక్రమంలో కవిత, ప్రవీణ, సురేష్ కుమార్, శోభ, పార్వతి, వాజిద్ అలీ,శేఖర్ రెడ్డి, సోమలింగం, సహదేవ, హిమబిందు, లలిత, నీలియా, శ్రీనయ్య సైదా, సురేఖ తదితరులు పాల్గున్నారు .

నల్గొండ టౌన్ : జాతీయ సైనిక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అక్షర స్కూల్లో బుధవారం ఆవిష్కార్ సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి నల్గొండ మండల విద్యాధికారి అరుంధతి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి వివిధ పరిశోధనలు చేస్తూ రేపటి భావిభారతావనికి ప్రతి ఒక్కరు సివి రామన్న కావాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ కక్కిరేని లక్ష్మీనారాయణ, కరస్పాండెంట్ పోలోజు నాగేందర్,ప్రిన్సిపాల్ పోలోజు అనూష,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుదవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ బొమ్మలను ముగ్గులతో వేసి ప్రయోగాలు నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు.అనంతరం సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మణ్ నాయక్ , సైన్స్ ఉపాధ్యాయులు ఏలేటి వినోద్ కుమార్, మైనం కృష్ణయ్య, లగిశెట్టి చైతన్య లత, ఉపాధ్యాయులు పెద్దిరెడ్డి అమరేందర్ రెడ్డి, నల్ల మేకల వెంకయ్య, గుడిపాటి కోటయ్య చాడా విజయనిర్మల పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం భారతదేశ విజ్ఞాన గని సర్.సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించి,సైన్స్ అభివృద్ధికి సి.వి.రామన్ చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరుడు అంజయ్య,ఉపాధ్యాయులు సుందరయ్య,మంజుశ్రీ, శ్రీధర్,ఏడుకొండలు,జీవన్ రెడ్డి,వాసుదేవరావు, హైమావతి, కృష్ణారెడ్డి ,వెంకటేశ్వర్లు,శ్రీనయ్య,శోభారాణి శ్రీలత,నాగరాజు, యాదయ్య,సులేమాన్,సలీం, తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : స్థానిక సన్ షైన్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సీ.వీ.రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించి కరెస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతు భారత రత్న, నోబెల్ బహుమతి గ్రహీత శ్రీ సీ.వీ.రామన్ ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ను కనుగొని శాస్త్ర ప్రపంచాన్ని అబ్బురపరిచిన రోజు అని ,ఈ సందర్భంగా అందరికి జాతీయ సైన్స్ దినోత్సవ శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులచేత సైన్స్ ఫెయిర్ ఏర్పాటుచేసారు. విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రాజెక్టు నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వీటిని పాఠశాల విద్యార్థులు అందరు వీక్షించి విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, సైన్స్ ఉపాధ్యాయులు వినయ్, రవి, కేశవ్, దేవేందర్, సహోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
గురువారం | ఫిబ్రవరి 29. 2024 | www.navatelangana.com

ట్రైనీ ఐపీఎస్ రాజేష్‌మీనాకు అధికారులు సహకరించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాకు ప్రభుత్వం నియమించిన ట్రైని ఐపీఎస్ రాజేష్‌మీనాకు కలెక్టరేట్‌లో చాంబర్ కల్పించి శాఖ లపై వివిధ విభాగాలకు సంబంధించిన కార్యక్రమ వివరాలను వివరించాలని ఆయా రెవెన్యూ విభాగాల అధికారులను బుధవారం కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా కలెక్టరేట్‌లోని పరిపాలన విభాగం, మున్సిపల్ విభాగం, ల్యాండ్స్ విభాగం , ఆయుదాల లైసెన్స్ ల జారీ అలాగే ఎన్నికల విభాగాలను వివరించాలని సూచించారు. తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఒక్కరోజు శిక్షణ అందించాలన్నారు.అలాగే కలెక్టరేట్‌లో వారం రోజులు శిక్షణ నిమిత్తం ఐపీఎస్ రాజేష్‌మీనాకు చాంబర్ కేటాయించామన్నారు.

విద్యార్థులు పరిశోధనారంగాలను ఎంచుకోవాలి

నవతెలంగాణ కోదాడరూరల్

విద్యార్థులు పరిశోధన రంగాలను ఎంచుకోవాలని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జునరావు అన్నారు. బుధవారం పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను ప్రారంభించి మాట్లాడారు. శాస్త్రవేత్తల త్యాగాలతోనే నేడు సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిందన్నారు. అధ్యాపకులు పాఠ్యాంశాలను ప్రయోగాలతో బోధించాలన్నారు .ప్రయోగాల బోధనతోనే విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తి పెరుగు తుందన్నారు. కళాశాల చైర్మెన్ నీలా సత్య నారాయణ చరవాణి ద్వారా విద్యార్థులకు జాతీయసైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



అంజలి స్కూల్‌లో ఘనంగా సైన్స్‌డే వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

దేశం గర్వించదగిన భౌతిక శాస్త్ర శాస్తవేత్త నోబెల్ బహుమతి గ్రహీత సివి రామన్ తన పరిశోధనల ద్వారా రామన్ ఎఫెక్ట్ ను 1928 వ సంవత్సరం ఫిబ్రవరి 28 వ తేదిన కనుగొన్నారని, ఆ సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని అంజలి స్కూల్ కరస్పాండెంట్ వెంపటి అజయ్ కుమార్ తెలిపారు.మంగళవారం స్థానిక 44 వ వార్డులో గల అంజలి స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలతో అద్భుతమైన ప్రయోగాలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.సైన్స్ ఫేర్ నందు సైన్స్, సోషల్, మ్యాథ్స్‌కు సంబంధించిన ప్రయోగాలు, శాస్త్ర సాంకేతిక రంగాలకు చెందిన ప్రయోగాలను విద్యార్థులు ప్రదర్శించారు.విద్యార్థులు చేసిన ప్రయోగాల వివరాలను కరస్పాండెంట్ వెంపటి అజయ్‌కుమార్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జేసీబీ పనితీరు, న్యూక్లియర్ పవర్‌ప్లాంట్ నిర్మాణం, వాటర్‌పంపింగ్, భూకంపాల నివారణ, నీటలో నడిచే పడవల తయారీలను, ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ,7 వ క్లాస్ విద్యార్థిని జస్మిత తయారు చేసిన వాటర్ ఓవర్ ఫ్లో అయినప్పుడు అలారమ్ వొచ్చే పరికరం మొదలైన ప్రయోగాలను విద్యార్థులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మెన్ వెంపటి రజనీ అజయ్‌కుమార్, మిలీనియం స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్,స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ డీవీఎల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



మండల అభివృద్ధికి కృషి చేస్తా

- ఎంపీపీగా మల్లెలరాణి అధికారికంగా నియామకం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య అన్నారు.బుధవారం పట్టణం లోని మండల పరిషత్ కార్యా లయంలో ఆర్వో సూర్య నారాయణ ఆధ్వర్యంలో అధి కారికంగా ఎంపీపీగా మల్లెల రాణిని అధికారికంగా ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, సాధినేని అప్పారావు, ఈర్ల సీతారాంరెడ్డి, ఎంపీటీసీలు హిమబిందు సుమన్ రెడ్డి, క్రాంతికుమార్, కలకొండ సౌజన్య బాలకృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, లిక్కీ గురవమ్మ వెంకటయ్య, అమరనాయిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్‌చైర్మెన్‌గా సంపత్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

హుజూర్‌నగర్ మున్సిపల్ వైస్‌చైర్మెన్‌గా పట్టణంలోని మూడో వార్డు కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి ఎన్నికయ్యారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాల యంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రత్యేకాధికారి, హుజూర్‌నగర్ ఆర్‌డీఓ జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైస్ చైర్మెన్ ఎన్నిక నిర్వహి ంచారు. మున్సిపల్ వైస్‌చైర్మెన్‌గా సంపత్‌రెడ్డిని స్థానిక 12వార్డు కౌన్సిలర్ వెలిదండ సరిత ప్రతిపాదించగా, 22 వార్డ్ కౌన్సిలర్ అమరబోయిన సతీష్ బలపరిచారు. దీనికి తోడు కౌన్సిల్ లోని 21 మంది కౌన్సిలర్లు ఆమోదం తెలపడంతో కాంగ్రెస్ కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి మున్సిపల్ వైస్‌చైర్మెన్‌గా ఎన్నికయ్యారు.అనంతరం ఆయన్ను ఆర్డీవో జగదీశ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించగా పలువురు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.అదేవిధంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, ఇందిరా సెంటర్లలో బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



సంపన్నదేశాల షరతులను తిరస్కరించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

డబ్ల్యూటీఓ నుండి ఇండియా నిష్క్రమించాలని దేశ వ్యవసాయరంగాన్ని సర్వనాశనం చేసే డబ్ల్యూటీవో షరతులను భారత ప్రభుత్వం ప్రతిఘటించాలని, అబుదాబి లో జరుగుతున్న డబ్ల్యూటీవో సదస్సులో సంపన్న దేశాల షరతులను భారత ప్రభుత్వం తిరస్కరి ంచాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి య ా ద గి రి రా వు డిమాండ్ చేశారు. బుధ వారం తిరుమలగిరి మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లా డారు. రైతులను, రైతాంగ ఉద్యమా లను అణిచివేతకు ప్రధాని మోడీ,కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కుట్ర పన్నుతు న్నారన్నారు. హర్యానా ముఖ్య మంత్రి మనోహర్‌లాల్ కట్టర్,హోంమంత్రి అనిల్‌విజ్ చట్టవిరుద్ధంగా రాజ్యాంగ విరుద్ధంగా సరిహద్దులు దాటి గుండా బలగాలను పంపి రైతులపై బుల్లెట్లు పేలేట్లు డియర్ గ్యాస్ ద్వారా రైతులపైదాడులు చేసి యువరైతు శబుకరన్ సింగ్‌ను హత్య చేశారని విమర్శించారు.వందలాది టాక్టర్లను ధ్వంసం చేసి రైతుల ఆస్తులను కూల్చివేతకు పాటు పడ్డారని విమర్శించారు.రైతు వ్యతిరేక కరెంటు ప్రయివేటీకరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



టైలరింగ్ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్‌నారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర ప్రభుత్వం టైలరింగ్ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో టైలర్స్ డే సందర్భంగా షేక్ జానీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.200 ఏండ్ల కింద విలియమ్స్ హోమ్ అనే ఒక శాస్త్రవేత్త కుట్టు మిషన్‌ను కనుగొన్నారన్నారు..నాటి నుండి నేటి వరకు తరతరాలుగా కుట్టు మిషన్ పై రకరకాల బట్టలను కుడుతున్నారని వారన్నారు. టైలరింగ్ కార్మికులకు నిరుద్యోగ భృతిని కల్పించాలని, ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరారు.50 ఏండ్లు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీఐటీయూ టౌన్ కార్యదర్శి ఎం.ముత్యాలు, సీనియర్ నాయకులు జుట్టుకొండ బసవయ్య, యూనియన్ అధ్యక్షులు షేక్ జానీ,కార్మికులు ఖాజామియా, మస్తాన్, షేక్‌పాషా, వెంకన్ననాగాచారి, మధు,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలిప్పిస్తామని..

అమాయకుల నుంచి రూ.లక్షలు స్వాహా

- లేని ఉద్యోగాలు ఉన్నాయంటూ కలెక్టరేట్‌లో డ్యూటీలు వేసిన ఘనుడు,
- డ్యూటీలు చేస్తున్న గమనించని కలెక్టరేట్ సిబ్బంది
- మణికంఠ ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం
- న్యాయం చేయాలంటున్న బాధితులు

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కలెక్టరేట్‌లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో అమాయక మహిళలకు మణికంఠ ఏజెన్సీ నిర్వాహకుడు టోకరా వేశాడు.తీరా ఉద్యోగాలు రాకపోవడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు లబోదిబోమంటున్నారు.మూడు నెలల నుంచి కలెక్టరేట్‌లో లేని ఉద్యోగాల్లో శానిటేషన్ విధులు నిర్వర్తిస్తున్నా వీరిని అధికారులు మాత్రం గుర్తించకపోవడం పలు పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మంగళవారం సాయంత్రం ఏజెన్సీ ఎదుట బాధితులు నిర్వహించిన ఆందోళనతో ఈ సంఘటన వెలుగులోకొచ్చింది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం....పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ సమీపంలోని మణికంఠ ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ పేరుతో శంకర్ కొంత కాలంగా కార్యాలయం ఏర్పాటు చేశాడు. జిల్లా కలెక్టరేట్‌లో శానిటేషన్ విభాగంలో స్వీపర్, అటెండర్ ఉద్యోగాలు ఉన్నాయని మోసపూరిత ప్రకటనలు ఇచ్చాడు. కలెక్టరేట్‌లో మణికంఠ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ పేరిట జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో నమోదు చేసుకున్న లెటర్ చూపించి నమ్మబలికాడు.తాను ఉద్యోగాలు ఇస్తానని నమ్మించడంతో పాటు వేతనం రూ.18 వేలు వస్తుందనడంతో చాలా మంది ఉద్యోగం వస్తుందన్న ఆశతో దశల వారీగా రూ. లక్ష నుంచి రెండు లక్షల వరకు చెల్లించారు.ఈ క్రమంలో అతడు మాయ మాటలు చెప్పి ఒక్కొక్కరి దగ్గర రూ.లక్ష నుండి రూ.2 లక్షల చొప్పున దాదాపుగా రూ.30 లక్షల వరకు వసూలు చేశాడు. మొదటగా నమ్మకం కలిగేందుకు ముగ్గురికి కలెక్టరేట్‌లో లేని ఉద్యోగాలు వచ్చాయని నకిలీ నియామక పత్రాలు అందించాడు.మీరు ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదని కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళండని చెప్పి పంపడంతో ఆ ముగ్గురు రోజు కలెక్టరేట్‌కు వెళ్లి శానిటేషన్ విధులు నిర్వహిస్తున్నారు. వారికి మూడు నెలలుగా శంకర్ రూ.8 వేలు సొంతంగా జీతం చెల్లిస్తూ వస్తున్నాడు. మూడు నెలలుగా ముగ్గురు వ్యక్తులు కలెక్టరేట్ లో శానిటేషన్ విధులను నిర్వర్తిస్తున్న కలెక్టరేట్ అధికారులు మాత్రం వీరిని గుర్తించలేకపోయారు.ఇదిలావుండగా ఈ ఉద్యోగాలు నిజమని నమ్మిన మరికొంత మంది మహిళా బాధితులు శంకర్ కు ఉద్యోగ%శీ% కోసం లక్షల్లో డబ్బులు ముట్టజెప్పారు.నెలలు గడుస్తున్నా ఉద్యోగాలు రాకపోవడం, నిర్వాహకుడు శంకర్ వాయిదా వేస్తుండటంతో బాధితులకు అనుమానం కలిగింది. బాధితులంతా మొదట కలెక్టర్ వెంకట్రావు ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌కు వెళ్లి అటు నుండి మహిళలు ఏజెన్సీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ నిర్వాహకుడు శంకర్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. తమ డబ్బులు తమకు ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.కాగా దీనిపై విచారణ జరిపించాలని కలెక్టర్ జిల్లా పోలీసులను ఆదేశించారు. నిరుద్యోగుల బలహీనతలను ఆసరా చేసుకుని లేని ఉద్యోగాలను ఇప్పిస్తామంటూ లక్షల్లో డబ్బులు వసూలు చేసి ఏజెన్సీల పేరుతో కేటుగాళ్ళు సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవలే మెడికల్ కాలేజీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని 40 మంది దగ్గర రూ.63 లక్షలతో మోసగాడు ఉడాయించిన సంఘటన మరువక ముందే మరొక మోసం వెలుగుచూడడంతో జిల్లాలో ఆందోళన నెలకొంది.



ప్రశాంతంగా ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ఇంటర్మీడియట్ ఫస్టియర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ (ఎం సి)రాకేన్‌కుమార్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ (డీఓ) వెంకటకృష్ణమా చార్యులు తెలిపారు. మొదటిరోజు జరిగిన తెలుగు, సంస్కృతం, పరీక్షలకు 218 మంది హాజరుకావాల్సి ఉండగా, 197మంది హాజరయ్యారు.

నేరేడుచర్ల: నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైనాయి. నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలతో బాటు గడ్డిపల్లి మోడల్ కాలేజ్, గరిడేపల్లి కేజీబీవీ కాలేజీ, నేరేడుచర్ల స్పందన కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులు మొదటి సంవత్సరం తెలుగు పరీక్ష రాశారు.మొత్తం 263 మంది విద్యార్థులకుగాను 24 మంది గైర్హాజరయ్యారు.239 మంది విద్యార్థులు హాజరయ్యారు.సూపర్వైజర్ ఎస్.మాధవి డిపార్ట్మెంట్ అధికారి వీరయ్య, హెల్త్ డిపార్ట్మెంట్ నరసయ్య పోలీస్ సహకారంతో పరీక్షలు నిర్వహించారు.

తిరుమలగిరి :తిరుమలగిరిలోని ఆదర్శ పాఠశాలలో జనరల్,ఒకేషనల్ కలిపి 256 మంది విద్యార్థులకు కు 181 మంది విద్యార్థులు హాజరు కాగా 75 విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు,డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు రమేష్, అశోక్ తెలిపారు.అలాగే తిరుమల సహకార జూనియర్ కళాశాల లో లో 214 మంది విద్యార్థులకు 204 మంది విద్యార్థులు హాజరు కాగా పదిమంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్లు వేముల బాలరాజు, హాయగ్రీవమూర్తి తెలిపారు.



నేరేడుచర్లలో..

తుంగతుర్తి : మండలకేంద్రంలో బుధవారం ప్రారంభమైన ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.ఒక్క నిమిషం నిబంధన ఉండడంతో విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకొని నోటీస్ బోర్డులపై తమ హాల్ టికెట్ నెంబర్ చూసుకొని తమకు కేటాయించిన గదులలోకి వెళ్లారు.గిరిజన గురుకుల పాఠశాలలో 196 మంది విద్యార్థులకు 181 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 15 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో259 మందికి,247 పరీక్షకు హాజరు కాగా 12 మంది గైర్హాజరయ్యారు.ఈ మేరకు పరీక్షాకేంద్రాల వద్ద పోలీసులు144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.పరీక్షాకేంద్రాల్లో విద్యార్థులు అవకతవకలకు పాల్పడకుండా అధికారులు సిట్టింగ్‌స్క్వాడ్ ఏర్పాటు చేసి ప్రశాంతంగా నిర్వహించారు.



తుంగతుర్తిలో..

వెంకటయ్య మృతి ఈ ప్రాంతప్రజలకు తీరని లోటు



నవతెలంగాణ-గరిడేపల్లి

కామ్రేడ్ వెంకటయ్య మృతి ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరావు అన్నారు బుధవారం మండల పరిధిలోని కొనాయిగూడెం గ్రామం లో తెల్లవారుజామున అనారోగ్యంతోమృతి చెందడంతో ఆయన మృత దేహాన్ని సందర్శించి మాట్లాడారు.సాయుధ తెలంగాణ పోరాటం లో వెంకటయ్య సీతారామయ్య తో పాటు ఉద్యమంలో అనేక అటుపోట్లను ఎదుర్కొని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించి చుట్టుపక్కల గ్రామాలకు నేనున్నా అంటూ ధైర్యం చెప్తూ ప్రజా సమస్య లపై అనేక పోరాటాలు చేసిన వ్యక్తి అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందించారని ప్రజా సమస్య ల పరిష్కారం కోసం తన దైన శైలి లో ఉద్యమం చేసిన వ్యక్తి నేడు మన మధ్య లేకపోవడం బాధాకరం అన్నారు ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కోరారు అనంతరం ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎస కె యాకూబ్,మాజీ ఎంపీటీసీ సుశీల, మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య,కంబడి భిక్షం, సైదిరెడ్డి పుట్టల లక్ష్మయ్య వీరయ్య అంబటి వెంకటయ్య సైదులు పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకంపై ప్రజలకు అవగాహన పెంచాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

విశ్వకర్మ పథకం నిరంతర ప్రక్రియ అని ఆ దిశగా గ్రామీణ, మున్సిపాల్టీ లలో ప్రజలను చేతన్యం పర్చి వారి ఆర్థిక బలోపేతనికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ పథకంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకాన్ని గ్రామీణ, మున్సి పాలిటీలలో ఎక్కువగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ పథకం ఆవశ్యకతపై ప్రజలలో అవగాహన ఎక్కువ కల్పించాలని అన్నారు. జిల్లాలో గ్రామీణ, పట్టణాలలో కలిపి ఇప్పటివరకు 5190 దరఖాస్తు లు అందాయని, ముఖ్యంగా ఏ కులస్తులైన చేతి వృత్తి లపై జీవిస్తున్నవారు అర్హులని అన్నారు.గ్రామ, మున్సిపాల్టీ స్టేజి 1 లో 1451 దరఖాస్తులు పరిశీలన చేయటం జరిగిందని అట్టి దరఖాస్తులు జిల్లా స్థాయి సెకండ్ స్టేజికి పంపించటం జరిగిందని తదుపరి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి స్టేజి 3 కి 936 దరఖాస్తులు పంపించటం జరిగిందని రాష్ట్ర స్థాయి లో 737 దరఖాస్తు లు ఆమోదం పొందాయని అన్నారు. జిల్లాలో గ్రామీణ, మున్సిపాల్టీలో మిగిలిన దరఖాస్తులు త్వరగా పరిశీలన చేసి తదుపరి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేచించారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ టి సీతారాం, ఎంఎస్‌ఎం ఈ శాఖ సహాయ సంచాలకులు (హైదరాబాద్) శ్రీనివాసరావు, డీపీఓ సురేష్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయకూలీల కుటుంబాలను ఆదుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

కూలి పనులకు పోతుండగా ప్రమాదవశాత్తు ఖమ్మం -సూర్యాపేట జాతీయ రహదారిపై మోతే మండల కేంద్రంలోబస్సు,ఆటో ఢీకొని కూలి పనులకు పోయే మునగాల మండలం రామ సముద్రం గ్రామానికి చెందిన ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారని ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం రూ.30 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గాయపడిన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థికసహాయం అందించాలని డిమాండ్ చేశారు.

వేసవికాలంలో ప్రజలకు మంచినీరందించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు బుధవారం మిషన్ భగీరథ నియోజక వర్గ అన్ని స్థాయిల ఈఈ, డీఈఈ, ఏఈ, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రానున్న వేసవి కాలంలో నియోజక వర్గంలో ఏ ఒక్క గ్రామం లో కూడా నీటి సమస్య రాకుండా చూసు కోవాల్సిన బాధ్యత మన మీద ఉందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరాలో అంతరాయం లేకుండా ప్రజలకు నీటిని సరఫరా చేయాలని కోరారు. గ్రామంలో ఉన్న సిబ్బంది ఎప్పటికప్పుడు మిషన్ భగీరథకు సంబంధించిన పైపులను నీటి ట్యాంకులను సందర్శించి ప్రతినెలా క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని కోరారు. అంతరాయం ఏర్పడితే సహించేలేదన్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



యూత్‌కాంగ్రెస్ మండలాధ్యక్షుని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నూతనకల్

యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు పసుల అశోక్‌యాదవ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో మండల నాయకులతో పాటు ఆయా గ్రామాల యూత్ నాయకులు, కాంగ్రెస్ నాయ కులు ఘనంగా నిర్వహి ంచారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి,నాయకులు దరిపెల్లి వీరన్న,ఇరుగు కిరణ్‌కుమార్,కొరివి గంగయ్య, మధు,క్రాంతి,మధు, గణేష్, చిర శ్రీనాథ్, అంజి, గౌతమ్,నరేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

నవతెలంగాణ-మోతె

మోతె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలతోపాటు గాయపడిన వారికి ప్రభుత్వం పారితోషికం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

బోరుమంటున్న రామసముద్రం

నవతెలంగాణ-మునగాల

మోతె అండర్ పాస్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలానికి చెందిన నలుగురు మహిళలు మృతి చెందటంతో ఆయా కుటుంబాలు బోరున విలపిస్తున్నాయి.విజయరాఘవాపురం గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలు.రేపాలలో ఒక మహిళా దుర్మరణం చెందారు.మృతులు మోతె మండలం హుసేనాబాద గ్రామంలో మిరప కాయలు ఎరేందుకు ఆటోలో వెళ్ళుతూ వుండగా ప్రమాదానికి గురైయ్యారు.వీరంతా దళిత కుటుంబాలకు చెందినవారే.రెక్కాడితే డొక్కాడని పరిస్థితి వీరిది. ప్రతి నిత్యం కూలీ పనులు చేస్తేనే వీరి కుటుంబాలు గడుస్తాయి.గ్రామాల్లో కూలి పనులు దొరక్క రోజు వారి పనుల కోసం ఇతర గ్రామాలకు వెళుతున్నారు.తప్పనిసరి పరిస్థితుల్లో 250నుంచి 300 వరకు ఇచ్చే నామమాత్రపు కూలీకి వెళ్ళి పొట్ట నింపుకుంటున్నారు.ప్రతి రోజు ఆటోలో ఉదయం వెళ్ళి సాయం త్రం వరకు ఇంటికి తిరిగి వస్తున్నప్పటికీ బుధవారం మాత్రం వీరిని మృత్యువు వెంబడించింది.మృతులంతా ఆరు పదుల వయస్సు దాటినవారే.పది పరక సంపాదించి కుటుంబఅవసరాలు తీర్చుకుంటుంన్నారు. విజయరాఘవాపురం గ్రామానికి చెందిన ముగ్గురు మృతుల్లో రెమిడాల సౌభాగ్యమ్మకు ముగ్గురు ఆడ పిల్లలు కాగా చిన్న అల్లుడిని ఇల్లరికం తెచ్చుకొని అల్లుడి వద్దే వుంటుంది.మరో మృతురాలు చెవుల నారాయణమ్మకు పిల్లలు లేకపోవడంతో తమ్ము డి కుమారుడుని సాదుకుంటుంది.ఇంకా కందుల నాగమ్మకు ఇద్దరు ఆడపిల్లలు.కుమారుడు ఉన్నారు.రేపాలకు చెందిన పోకల అనసూర్యకు ఇద్దరుకూతుళ్ల,ఇద్దరు కుమారులు ఉన్నారు.నాలుగు కుటుంబాల్లోనూ ఇంటికి పెద్దదిక్కు కోల్పోవడంతో కుటుంబసభ్యులు, బంధువులు బావురు మంటున్నారు.

నిరుద్యోగ యువత మోసపోవద్దు

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

నిరుద్యోగ యువత మోసపూరితమైన మాటలను నమ్మి ఉద్యోగాల వేటలో యువత మోసపోవద్దని కలెక్టర్ ఎస్ వెంకట్రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో మంగళవారం వివిధ తెలుగుదినపత్రికల్లో వచ్చిన వార్తలకు కలెక్టర్ స్పందిస్తూ కలెక్టరేట్‌లో శానిటేషన్ (స్కావెంజర్) నిమిత్తం కమిటీ ద్వారా ముగ్గురు స్కావెంజర్లను టెండర్ నిర్వహించి మణికంఠ ఏజెన్సీ ద్వారా సెప్టెంబర్,2023 నెలలో తీసుకోవడం జరిగిందన్నారు.ఉద్యోగాల పేరిట మణికంఠ ఏజెన్సీ ఇతరుల వద్ద నుండి వసూలు చేసిన డబ్బులకు కలెక్టరేట్‌కు సంబంధం లేదన్నారు.బదనాం చేసే ఏజెన్సీలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.సంబంధిత కమిటీ ద్వారా అవుట్ సోర్సింగ్ పద్ధతిపై నియమించిన వివరాలను ఎస్పీ రాహుల్‌హెగ్డేకు పంపించామన్నారు.మోసపూరితంగా నిరుద్యోగుల నుండి డబ్బులు వసూలు చేసిన మణికంఠ ఏజెన్సీ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు.యువత మోసపోకుండా సంబంధిత శాఖల అధికారులను, ఉపాధి కల్పన కార్యాలయంలో ఉద్యోగ వివరాలు తెలుసుకోవాలని,ఎక్కడా ఏజెన్సీలకు డబ్బులు ఇచ్చి మోసపోకుడదని సూచించారు.



కళతప్పిన గ్రామాలకు కాంగ్రెస్ పాలనలో పునర్జీవం

నవతెలంగాణ-పాలకవీడు

టీఆర్ఎస్ పాలనలో అభివృద్ధిలో వెనకబాటుకు గురై కళతప్పిన గ్రామాలు నేడు కాంగ్రెస్ పాలనలో కళకళలాడుతున్నాయని ఎంపీపీ భూక్యాగోపాల్ అన్నారు. బుధ వారం మండలంలోని కోమటి కుంట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నుండి మంజూరైన రూ.10 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణపనులను జెడ్పీటీసీ మాలోతు బుజ్జి మోతిలాల్‌తో కలిసి ప్రారంభించారు.ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి మండల తహసీల్దార్ శ్రీదేవి,ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షులు గొర్రె శ్రీనివాస్‌యాదవ్, బీసీసెల్ తోడేటి శ్రీనివాస్‌యాదవ్, మేకల నాగరాజుయాదవ్, సుబ్బు, ఆంజనేయులు, లక్ష్మినారాయణ,బుచ్చయ్య, వడ్త్యా శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-భువనగిరి రూరల్



మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో ఎస్.ఆర్ఇజిఎస్ నిధ్ర నుంచి పది లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సిసి రోడ్ నిర్మాణంలో నాణ్యత పాటించాలని, ఇలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని పంచాయతీరాజ్ ఏఈకి సూచించారు. ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి ఎంపీటీసీ చంద్రకళ వీరస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి, పంచాయతీ ఏ ఈ ప్రసాద్, ప్రజలు పాల్గొన్నారు.

బట్టలు కుట్టడం కళాత్మకమైన వృత్తి: సీఐ

నవతెలంగాణ-రామన్నపేట



కళాత్మకమైన వృత్తులలో బట్టలు కుట్టడం ఒక ముఖ్యమైన వృత్తి అని స్థానిక సీఐ నిగిడాల వెంకటేశ్వర్లు అన్నారు. ప్రపంచ టైలర్స్‌డే వేడుకలను పురస్కరించుకొని బుధవారం మండల టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హేవే జెండాను సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై మల్లయ్య ఆవిష్కరించారు. అనంతరం సీఐ ఎస్ఐలతో పాటు పలువురు ప్రముఖులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పున్న జగన్మోహన్, ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, కందుల హనుమంతు, గాదే నరేందర్, పున్న వెంకటేష్, టైలర్ అసోసియేషన్ నాయకులు ఎండి నజీర్, సంగిశెట్టి వేణుగోపాల్, షేక్ షబ్బీర్, ఎండి ఆతిక్ బాబా, వర్కింగ్ ప్రెసిడెంట్, పిట్టల శ్రీనివాస్, ఏలూరి రవి, చెరుకు సాయికుమార్, ఎండి తప్రెజ్, కిషన్, ఏలూరి కుమార్ తదతరులు పాల్గొన్నారు.

మత్తు పానీయాలను అరికట్టాలి

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



సంతు సేవాలాల్ స్ఫూర్తితో నియోజకవర్గంలో మొత్తం పానీయాలను అరికట్టాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గిరిజనులు ఆరాధ్య దైవంగా భావించే సంత్ సేవాలాల్ 285వ జయంతి ఉత్సవాల్లో ఆయన మాట్లాడారు. సంతు సేవాలాల్ ముత్తు పానియాలను నిర్మూలించడంతోపాటు అహింస, మూఢ నమ్మకాల నుండి గిరిజనులకు విముక్తి కల్పించిన ఆదర్శప్రాయుడన్నారు. గిరిజనులు నేటికీ అనేక ఇబ్బందులతో జీవిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను శాసించగలిగే స్థాయిలో ఉన్న గిరిజనులు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. సేవాలాల్ సేవలను ప్రభుత్వం మరువందన్నారు. ఇక నుండి ప్రతి గిరిజన అభివృద్ధి కార్యక్రమాల్లో సేవాలాల్ ఫోటో పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం గిరిజన తండాలను పంచాయతీలుగా చేసింది తప్ప నిధులు భవన నిర్మాణాలు చేపట్టలేదు అన్నారు. కెసిఆర్ కుల సంఘాలకు భవనాలు నిర్మిస్తామని హామీలు ఇచ్చారే తప్ప అమలు చేయలేదన్నారు. పదేళ్ల పాలనలో ప్రజలకు భ్రమలు కల్పించారే తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వచ్చే ఏడాది కల్లా మండలంలో బంజారా భవనం నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు.ఎస్టి గురుకుల పాఠశాల సొంత భవనం నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న పేదల ప్రభుత్వం వచ్చింది.ఎస్సీ ఎస్టీలందరికీ ఇండ్లు మౌలిక వసతులు కల్పించేందుకు కృతనిత్యంతో పని చేస్తుంద న్నారు. నియోజక వర్గంలో పరిష్కారానికి నోచుకోని సమస్యలన్నిటిని ఐదేళ్లలో అంచలవారిగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం, చౌటుప్పల్ ఎంపీపీలు గుత్తా ఉమాదేవి, తాడూరి వెంకటరెడ్డి, నాంపల్లి జెడ్పిటిసి వెంకటేశ్వర్ రెడ్డి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కరంటోతు బిక్షపతి నాయక్, మాజీ ఎంపీపీ వాంకుటోతు బుజ్జి, నాయకులు ముద్దంగుల నరసింహ, ఏపూరి సతీష్,ఉప్పల లింగస్వామి, నోముల మాధవరెడ్డి,అంతటి ధనరాజ్ గౌడ్, కాత్రోత్ సాగర్, రవి, పలువురు ఎమ్మార్వోలు ఎంపీడీవోలు జిల్లా స్థాయి అధికారులు, గిరిజనులు పాల్గొన్నారు.



విద్యార్థికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం..

ఇటీవల గుజరాత్ రాష్ట్రంలో జరిగిన నేషనల్ ఇంటర్ డిస్టిక్స్ జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో పాల్గొన్న మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల చెందిన 10వ తరగతి విద్యార్థిని సభావత్ రాజేశ్వరికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరపున రూ.25 వేల చెక్కును బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి అందజేశారు.



లింగయ్య ఆశయాలు కొనసాగిస్తాం

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

కుక్కల లింగయ్య ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం)యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. బుధవారం మండలంలోని వావిల్లపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) నాయకులు కుక్కల లింగయ్య స్మారక స్థూపాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంతాప సభలో జహంగీర్ మాట్లాడారు. లింగయ్య 1985లో పార్టీలో చేరి అనేక ప్రజా పోరాటాలు చేపట్టారని గుర్తు చేశారు. వ్యవసాయ కూలీలు, గీతా కార్మికులు, రైతుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించినట్లు చెప్పారు. పార్టీలో చురుకైన కార్యకర్తగా ఉంటూ ప్రజాసమస్యలపై స్పందించి ప్రజల కోసం పని చేసేవారన్నారు. లింగయ్య ఆశయాలు ముందుకు తీసుక పోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బలరాజు, దొనూరి నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాసాచారి, మండల కమిటి సభ్యులు చింతకాయల నర్సిహ్మా,సర్పంచ్ జక్కర్తి పాపయ్య, టిఆర్ఎస్ నాయకులు శ్రీరాముల నర్సింహ్మా గ్రామ శాఖ కార్యదర్శి కుక్కల ఆంజయ్య, చింత కాయల లింగుస్వామి, సత్త య్యనర్సింహ్మా, కోలపుల్లయ్య, ఏంపల్ల మారయ్య, పోదిల నర్సింహ్మా, కుటుంబ సభ్యులు కుక్కల పరుషరాము, సాలమ్మ పాల్గొన్నారు.

మత్స్య సంఘం అధ్యక్షునిపై నెగ్గిన అవిశ్వాసం

నవతెలంగాణ-గుండాల

గుండాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు మైస బాలకృష్ణపై ఆ సంఘం డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. 8 మంది డైరెక్టర్లు అధ్యక్షుడు బాలకృష్ణపై అవిశ్వాసం ప్రకటించి ఈ నెల 16న జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాంకు నోటీస్ అందజేశారు. దీంతో అధ్యక్షుడు బాలకృష్ణపై పెట్టిన అవిశ్వాసం పై బుధవారం ఓటింగ్ నిర్వహించగా అధ్యక్షుడు మైస బాలకృష్ణతో పాటు అనారోగ్యంతో మరో డైరెక్టర్ లక్ష్మమ్మ గైర్హాజరు కాగా ఏడుగురు డైరెక్టర్లు హాజరయ్యారు. అవిశ్వాసానికి సరిపడా ఓట్లు రావడంతో అధ్యక్షుడు బాలకృష్ణ పదవి కోల్పోయారు. బాలకృష్ణ మూడేళ్లుగా కనీసం జనరల్ బాడీ మీటింగ్ పెట్టకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని పలు అవినీతి కార్యక్రమాలకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ 8 మంది డైరెక్టర్లు ఆయనపై అవిశ్వాసం ప్రకటించారు. నూతన అధ్యక్షుని ఎన్నిక కోసం మత్స్యశాఖ రాష్ట్ర కమిషనర్ కు నివేదిస్తామని యాదాద్రి జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్లు రవి నాయక్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కోన కార్పస్ చెట్లను తొలగించాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న కోన కార్పాస్ చెట్లను తొలగించాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ రెడ్డికి ఏబీవీపీ ఎస్ఎఫ్‌డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆ చెట్ల వలన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, జిల్లా కేంద్రంలో పలు పట్టణ కేంద్రాలలో ఈ చెట్లు విపరీతంగా ఉన్నాయన్నాని, ఆరోగ్యానికి హాని కలిగించే ఈ చెట్లను తొలగించేల చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సామల సాయికుమార్, ప్రణయ్, సిద్ధు, శివ, ఉదయ్‌లు పాల్గొన్నారు.

విద్యాలయాల్లోనే దేశ నిర్మాణానికి పునాది

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



విద్యాలయాల్లోనే భారతదేశ నిర్మాణానికి, ఆర్థిక పురోగతికి పునాది బాటలు పడతాయని ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ అన్నారు. బుధవారం మైలార్ గడ్డ తండా మండల ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నమిల భరత్ కుమార్ మాట్లాడారు. అలాగే జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. జగదీష్ చంద్రబోస్, శాంతి స్వరూప్, భట్నాగర్, హెచ్ జహంగీర్ బాబా, వెంకట్రామన్ రామకృష్ణన్, సీఎన్ రావు లలాగ సైంటిస్టులు కావాలని పిలుపునిచ్చారు. సైన్స్ తోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు ఎన్ నలిని కుమారి, అంగన్వాడీ టీచర్ జీలమ్మ, లక్ష్మి, ఎస్ఎంసి సభ్యులు సునీత, కవిత, మౌనిక, సాలమ్మ, మంజుల, నరసింహ, జావిద తదితరులు పాల్గొన్నారు.

మహిమాన్విత క్షేత్రం పూర్ణగిరి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు కేవలం 60 కిలోమీటర్ల దూరంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి కేవలం 12 కిలోమీటర్లదూరంలో మహిమాన్విత క్షేత్రం పూర్ణగిరి క్షేత్రం స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి చరిత్ర శంకుచక్ర నామాలతో సర్పాకారములో సిరియాల సింహం వలె స్వయంభుగా ఈ కొండ గుహలో వెలసినాడు. ఈ స్వామి వారిని అంబరీష్యుడు అనే మహాముని దేశ సంచారం చేస్తూ ఈ గుహలో తపస్సు చేసుకొనుటకు అనువుగా ఉందని నచ్చి తపస్సు చేసుకొనుచుండగా రాక్షసులు తన తపస్సును భంగం చేస్తుండగా నరసింహుడి భక్తుడైన అంబరీష్యుడు స్వామి వారిని వేడుకొనగా స్వామి వారు ప్రత్యక్షమై తన సుదర్శన చక్రాన్ని వదిలి రాక్షసులను సంహరించి అంబరీష్యుని రక్షణకై ఇక్కడే వెలిసినాడు అని పూర్వీకులు చెబుతుంటారు. ఈ స్వామిని 1850 సంవత్సరంలో బత్తిని అర్వపెళ్లిగౌడ్ అనే భక్తుడు అర్వపల్లి లక్ష్మీనరసింహస్వామి వారి వరాన జన్మించినాడని ప్రతీతి. తల్లిదండ్రులను విడిచి వారికి చెప్పకుండా సూర్యాపేట వద్ద ఉన్న అర్వపల్లి దేవాలయంలో ఉంటుండగా 12వ ఏట కలలో స్వామివారు దర్శనమిచ్చి తాను మీ నమాత్ పెళ్లి గ్రామానికి తూర్పున ఎన్నో సంవత్సరాలక్రితం వెలిసినానని చెప్పగా వెంటనే అర్వపల్లి నమాత్ పెళ్లి తిరిగి వచ్చి కొండల గుహలో ఉన్న స్వయంభు గా వెలసిన లక్ష్మీనరసింహస్వామి వారి సేవ చేస్తూ ఉండేవారని గ్రామ పూర్వీకులు చెప్పారు.

2016లో పూర్ణగిరి కురుక్షేత్రం..

గతంలో అర్వపల్లి పూజా పురస్కారాలు నిర్వహించగా, అనంతరం వారి కుటుంబ సభ్యులు గ్రామస్థులు స్వామి వారి సేవ చేసేవారు, 2016 జనవరిలో బత్తిని రాములు గౌడ్‌కి స్వామివారు కలలో ఎన్నోసార్లు కనిపించినా అతను పట్టించుకోలేదు. కానీ ఒకరోజు తనకి జరిగిన పెద్ద రోడ్డు ప్రమాదంలో బతికి బయటపడడంతో దేవుని మహిమే అని వెంటనే అతను ఇంటికి వచ్చి తన చిన్నాన కొడుకు అయిన బత్తిని సుధాకర్‌ని వెంట పెట్టుకొని ఇప్పుడు పిలిచే పూర్ణగిరి (బోడగుట్ట) గుడిదగ్గరకు వెళ్ళినాడు గుడిలో పెద్ద పెద్ద చెట్లు తీగలు స్వామి వారి పైన కప్పబడ్డాయి పైకి వెళ్లి చెట్లను మరియు తీగలను తొలగించి వెంట తెచ్చుకున్న నీళ్లను వంచామృతాలను స్వామివారి పైన పోసి అభిషేకించి పూల మాలను పండ్లను పెట్టి క్రిందకు దిగే క్రమంలో స్వామి వారి పైన పెద్ద నాగుపాము కృష్ణ లీలాలు కలిగి బంగారువన్నెతో దర్శనమిచ్చింది. ఇట్టి విషయంలో 2016 సంవత్సరంలో మీడియా సోషల్ మీడియా పత్రికలలో వచ్చింది జరిగిన విషయాన్ని నమాత్ పెళ్లి గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ, గ్రామ పెద్దలు ప్రజలకు బత్తిని రాములు గారు తెలియపరిచారు. అప్పటినుంచి ఈ క్షేత్రం దిన దినంగా అభివృద్ధి చెందుతూ అంచలంచెలుగా అభివృద్ధి చెందుతుంది.



తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక క్షేత్రం పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం: నరసింహ ఉపవాసకులు బత్తిని రాములు గౌడ్

దేశంలోనే సుదర్శన క్షేత్రం ఒకటి తమిళనాడు రాష్ట్రంలో ఉండగా, రెండవది తెలంగాణ రాష్ట్రంలో ఉందని, సుదర్శన క్షేత్రాలు ఎక్కడ ఉండవని, స్వామివారి సుదర్శన చక్రానికి ఎంత శక్తి ఉంటుందో ఈ క్షేత్రానికి అంతకు రెట్టింపు అయినా శక్తి ఉంటుందని నరసింహ ఉపవాసకులు బత్తిని రాములు గౌడ్ తెలిపారు. మొదట స్వామి వారు తనకు లక్ష్మీనరసింహస్వామి వారు స్వప్నంలో దర్శనం ఇచ్చినప్పుడు కల అని వదిలివేయగా, స్వామివారి లీలా మహత్యంతో స్వామివారి సేవలోకి వచ్చినట్లు తెలిపారు.



ఆలయంలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం.. ఆలయ చైర్మెన్ అతికం లక్ష్మీనారాయణ గౌడ్..

పూర్ణగిరి దేవాలయంలో మౌలిక వసతులు దాతల సహకారంతో పూర్తి స్థాయిలో కల్పిస్తున్నట్లు ఆలయ చైర్మెన్ లక్ష్మీనారాయణ గౌడ్ తెలిపారు. నరసింహ ఉపవాసకులు బత్తిని రాములు గౌడ్ సహకారంతో దేవాలయంలో అభివృద్ధి పనులు మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రం పూర్ణగిరి..

అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రం నమాత్ పెళ్లి పూర్ణగిరి దేవాలయం అని నందనం ఎంపిటిసి మట్ట పారిజాత శంకర్ బాబు అన్నారు. 2016 సంవత్సరంలో బత్తిని రాములు గౌడ్ అని స్వామివారి భక్తుడు ఈ క్షేత్రాన్ని వెలుగులోకి తీసుకువచ్చాడు. చాలామంది దాతలు ముందుకు వచ్చారు. సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, మొసలి ఉదయ్ కుమార్ రెడ్డి, రావి సురేందర్ రెడ్డి, ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్ ల సహకారంతో ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. స్వామివారి కృపా కటాక్షాలతోనే ఎంపిటిసి గా గెలిచి, ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు.

20వ వార్డు కౌన్సిలర్ రాజీనామా

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ రాజీనామా చేశారు. పట్టణంలోని 20వ వార్డు కౌన్సిలర్ పచ్చాల హేమలత జగన్ తన రాజీనామా పత్రాన్ని మున్సిపల్ ఇంచార్జీ కమిషనర్ కొండల్ రావుకు అందజేశారు. అనంతరం హేమలత జగన్ మాట్లాడుతూ చైర్మన్ ఎన్నికకు తాము సహకరించామని తెలిపారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తమకు వ్యక్తిగతంగా విలువలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి తమకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేస్తామని వెల్లడించారు.

ఘనంగా టైలర్స్‌డే

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో జెంట్స్ అండ్ లేడీస్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు మార సంగమేశ్వర్, ప్రధానకార్యదర్శి గంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం టైలర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం టైలరింగ్ వృత్తి చేసే వారికి 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్ మంజూరుచేయాలని, ఉచిత కరెంట్ ఇవ్వాలని, గృహలక్ష్మీ పథకాన్ని, బ్యాంకుల ద్వారా వృత్తిదారులకు వడ్డీలేని రుణాలు మంజూరుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనకయ్య, పరమేశ్, దశరథ, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: ఇన్‌చార్జి డీఈఓ

నవ తెలంగాణ-భువనగిరిరూరల్



రాబోయే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని స్థాయిలలో పకడ్బందీ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపర్డెంట్లు, డిపార్మెంటల్ అధికారులు, విద్యాశాఖ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్షల సమయం, నిర్వహణపై ఇన్విజిలేటర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే పరీక్షా కేంద్రాలలోకి అనుమతించాలని తెలిపారు. ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతున్నందున పరీక్షా కేంద్రానికి ఉదయం 8.30 గంటలకే విద్యార్థులకు చేరుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో మాతృశ్రీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-చౌటుప్పల్



మహాత్మాగాంధీ యూనివర్శిటీ ప్రకటించిన డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని గుండు నిఖిత బీఎస్సీ ఎంపీసీఎస్‌లో 10/10 ఎస్‌జీపీఏ సాధించగా మరో 40 మంది విద్యార్థులు 9 కంటే ఎక్కువగా ఎస్‌జీపీఏ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్‌రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలవి లోపాయికారి పొత్తులు

నవతెలంగాణ-భువనగిరి



కాంగ్రెస్, బీజేపీ లోపాయికారిపొత్తులో భాగంగానే ఇరు పార్టీలు కాంగ్రెస్ చైర్మన్ పదవి, బీజేపీ వైస్ చైర్మన్ పదవులను చేజిక్కించుకున్నాయని రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ కొలుపుల అమరేందర్ ఆరోపించారు. బుధవారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మెన్ జడల అమరేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చింతల కిష్టయ్య బిజెపి అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, నాయకులు పెంట నరసింహ, రచ్చ శ్రీనివాస్, ఇష్టమైన గోపాల్, జంగయ్య, ఇట్టబోయిన గోపాల్ ,చేన్న మహేష్ పాల్గొన్నారు.

మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షునిగా ఉప్పలయ్య

నవతెలంగాణ-రాజపేట

మండలం నర్సాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం మండల శాఖ అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా నియమితులయ్యారు. బుధవారం నియామక పత్రాన్ని హైదరాబాదులో జరిగిన మాజీ ప్రజాప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం అధ్యక్షులు మేడి శంకరయ్య అందజేసే అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు బూరుగు భాగ్యమ్మ నర్సిరెడ్డి, ఎర్రగుంట లావణ్య జస్వంత్,ఎంఏ రహీం, రవీందర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ ప్రతినిధుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తన పదవికి పూర్తి న్యాయం చేస్తానని ఎన్నుకున్నందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

సర్ సీవీ రామన్ జయంతిని పురస్కరించుకొని బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జిల్లాలో పలు కాలేజీలు, స్కూళ్లలో ఘనంగా నిర్వహించారు.

శ్రీనివాస రామానుజన్ స్కూల్లో..



భువనగిరి రూరల్..

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో శ్రీనివాస రామానుజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంలో విద్యార్థులు సైన్స్ కి సంబంధించిన వివిధ ప్రదర్శనలు చేశారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ శ్రీరాములు, డైరెక్టర్ లు శ్రీశైలం, రాజకుమారులు మాట్లాడుతూ ప్రస్తుత రోజులలో సైన్స్ లేనిది జీవనం కూడా లేదని భారత దేశంలో జరుపుకునే అన్ని పండుగలకు సైన్స్ ముడిపడి ఉందని, మన సంప్రదాయంలో కూడా సైన్స్ ఇమిడి ఉందని, ప్రతి విద్యార్థి సర్ సివి రామన్ ను ఆదర్శంగా తీసుకొని మంచి సైంటిస్టులుగా కావాలని అదేవిధంగా అబ్దుల్ కలాం, జేసి బోస్ లాంటి గొప్ప సైంటిస్టులను ఆదర్శంగా తీసుకొని, మంచి ఆదర్శవంతమైన ప్రతిభావంతమైన విద్యార్థులుగా తయారు కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, రజనీకాంత్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతారం గురుకుల పాఠశాలలో..

మండలంలోని ఎస్‌ఓఈ అనంతారం గురుకుల పాఠశాలలో నేషనల్ సైన్స్‌డేని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా డాక్టర్ కర్లీ గీతాంజలి, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇందిరా ప్రియదర్శిని గౌట్ డిగ్రీ కాలేజ్ హైదరాబాద్ మరియు మిడే అరుణ్ కుమార్, అడ్వకేట్ హైకోర్ట్ ఆఫ్ తెలంగాణ, మేంబర్ ఆఫ్ ఇక్రిసాట్ వారు హాజరై, మాట్లాడారు. అనంతరం అరుణ్ కుమార్ మాట్లాడారు. గురుకుల ప్రధాన చార్యులు పి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సివి రామన్ ప్రయోగాలు నేటికీ నిజ జీవితంలో అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏటీపీ మెగా, డి డబ్ల్యూ రజిత, సైన్సు ఉపాధ్యాయులు శ్రీవాణి, అనురాధ, శ్రీలత, రోసినార, అమ్రిన్, కళ్యాణి, కృష్ణయ్య, శ్రీశైలంలు పాల్గొన్నారు.

భువనగిరి:

స్థానిక దేదీప్య హైస్కూల్‌లో జాతీయ వైజ్ఞానిక దినోత్సవ సందర్భంగా పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. బుధవారం ప్రదర్శనలో 120 పైగా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల ఆలోచనలో నూతన ఆవిష్కరణలు రూపు దిద్దుకున్నాయి.ఈ ప్రదర్శనలు చూడడానికి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులతో పాటు చుట్టూ ప్రక్కల ఉండే వాళ్ళు పెద్ద ఎత్తున వచ్చారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శేషగిరిరావు,డైరెక్టర్ రంగారావు, రూప, రమ్య శంకర్, వీరు, జ్యోతి,సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్ కుమార్, భవాని, కరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



భువనగిరిలో..

వలిగొండ:

సైన్స్ ఫేర్ లతో విద్యార్థులలో శాస్త్ర, సాంకేతిక రంగాల పట్ల అవగాహన పెరుగుతుందని పాఠశాల డైరెక్టర్, న్యాయవాది డైరెక్టర్ కొండూరు బాలరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఫేర్ నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం.థామస్ అబ్రహం, అనూప్, సాంద్రా, మహేష్, జేరిన్, మనూ, డార్లి, కావ్య స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ రూరల్:

మండలంలోని కొయ్యలగూడెం ప్రగతి ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

రాజపేట:

మండలంలోని నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసారు. అలాగే పలు పోటీలు నిర్వహించారు. మధ్యాహ్నం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సైన్స్ ఉపాధ్యాయినిలు భారతి, ప్రసూన కుమారి ముందుండి నిర్వహించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హసనొద్దీన్, శ్రీమతి, మల్లేశ, విద్యార్థులు పాల్గొన్నారు.



గోపులాయపల్లిలో గ్రామోత్సవం

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

శ్రీవారి జాల వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా బుధవారం గోపులాయిపల్లి గ్రామంలో ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఘనంగా గ్రామోత్సవాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో. ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి , గ్రామ మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, యా టా సైదులు, నర్రా కృష్ణారెడ్డి ధార యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ వాసికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ, బంగారు పతకం

నవతెలంగాణ- నల్గొండటౌన్



నల్లగొండ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది గోపగాని జగన్నాథం కూతురు గోపగాని శారదకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టాతో పాటు, బంగారు పతకాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాలయ చాన్సులర్ డాక్టర్ తమిళ సై సౌందర రాజన్ బుధవారం హైదరాబాదు లోని రవీంద్ర భారతిలో అందజేశారు."రోల్ ఆఫ్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఎమాంగ్ ఫస్ట్ ఇయర్ జి. ఎన్.యం. నర్సింగ్ స్టూడెంట్స్ ఆఫ్ నల్గొండ డిస్ట్రిక్ట్ ప్రాబ్లమ్స్ అండ్ ప్రాస్పెక్టస్ అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకు గోపగాని శారదకు, పట్టా తో పాటు బంగారు పతకాన్ని బహూకరించారు ఈ కార్యక్రమంలో గవర్నర్ తో పాటు, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ తంగేడు కిషన్ రావు, కళా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తాం

- ఎమ్మెల్యే జయవీర్

నవతెలంగాణ -పెద్దవూర

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సీఎం రేవంత్ రెడ్డి ఖచ్చితంగా అమలుచేసి చూపిస్తారని ప్రజా పాలన దిశగా ప్రభుత్వం దూసుకెళుతుందని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని చలకుర్తి గ్రామంలో ఎస్సీ కాలనీలో ఎస్డి ఎఫ్ 20 లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసి మాట్లా డారు. ప్రతి గ్రామంలోనూ సీసీరోడ్డు పనులు నిర్మించడం,గ్రామాలన్నీ అన్ని రకాలుగా అభివృద్ధి పతంలో ముందుకు సాగుతున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీలలో మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ కింద 10 లక్షలు హామీలు అమలులోకి వచ్చాయన్నారు. అనంతరం



గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కలకొండ శివ గత సంవత్సరంలో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతడికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును మృతుడి తండ్రి కలకొండ రామచంద్రు కు గ్రామంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమవత్ శంకర్ నాయక్, బై కానీ లక్ష్మయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ లలిత వెంకట్ రెడ్డి , ఎంపిటిసి గొదల నారాయణ రెడ్డి,ఉప సర్పంచ్ పిల్లి శంకర్, వార్డు మెంబర్లు, జిల్లా యూత్ సెక్రెటరీ. సల్లా హనుమంత రెడ్డి, తుమ్మలపల్లి సుధాకర్ రెడ్డి, ముదిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, జెజాల వెంకటేశ్వర్లు, నల్గొండ గిరిబాబు, భాస్కర్ రెడ్డి, సాంబా రెడ్డి,కొట్టే వెంకన్న యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఉంగరాల శ్రీనివాస్ , తుమ్మలపల్లి రంగారెడ్డి, మల్లెపల్లి సరేందర్, కలకొండ నాగర్జున, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీడబ్ల్యూసీ హమాలీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శివంగూరి రాములు

నవతెలంగాణ-సూర్యాపేట



సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ హమాలి కార్మికులను నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక సీడబ్ల్యూసీ హమాలీ కార్మికుల సంఘ కార్యాలయం వద్ద నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.1960 సవంత్సరంలో సూర్యాపేట పట్టణంలో విజయవాడ, హైదరాబాద్ జాతీయ రహదారిపై శాంతినగర్ సమీపంలో 5 వేల సామర్థ్యంతో సీడబ్లూసీ గోడౌన్ ఏర్పాటు చేశామన్నారు..కాలక్రమేణా ఈ గోడౌన్ ప్రస్తుతం 70 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ గా విస్తరించి తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలోకి వచ్చిందన్నారు. ఈ గోడౌన్‌లో గతంలో వడ్లు, అపరాలు, యూరియా, సివిల్ సప్లై బియ్యం,ఎఫ్‌సీఐ బియ్యం ఎగుమతులు,దిగుమతుల తో నడిచేద న్నారు. ప్రస్తుతం సివిల్ సప్లై బియ్యాన్ని పూర్తిగా ఖాళీ చేశారని, దీనికి కారణం సీడబ్ల్యూసీ ఆర్ఎం ఆఫీస్‌కు సివిల్ సప్లై వారికి మధ్య ఉన్న ఆర్థికపరమైన లావాదేవీలు కారణమని తెలిపారు. దీంతో సివిల్ సప్లై బియ్యం ప్రైవేట్ గిడ్డంగులలో ఎగుమతి దిగుమతి చేస్తున్నారని,ఎఫ్‌సీఐ బియ్యం రైల్వే పాయింట్ వద్ద ఉన్న గిడ్డంగులు దగ్గర మాత్రమే స్టాక్ పెట్టు తున్నారని అవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ గిడ్డంగులను ప్రయివేట్ పరం చెయడం వల్ల ప్రయివేట్ రంగము లో గిడ్డంగుల సంఖ్య పెరిగిందన్నారు.దీనితో జిల్లాలో ఏకైక ప్రభుత్వ గిడ్డంగి శాంతి నగర్‌లో దాదాపుగా 70ఏండ్ల నుండి ఉందన్నారు. ఇప్పటివరకు వరకు సుమారు రెండు వందల మంది పైగా హమాలీలు పని చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో గిడ్డంగులను పదమూడు ప్రయివేట్ సంస్థలను ప్రభుత్వ సహకారంతో నిర్మించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ గిడ్డంగులల్లో పని చేసే హామాలీలకు ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.వయస్సుతో నిమిత్తం లేకుండా నెలకు రూ. 5వేలపింఛన్ ఇవ్వాలని కోరారు.హమాలీలకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు,సీడబ్ల్యూసీ హమాలీ సంఘం అధ్యక్షుడు బాలరాజు, యాదయ్య,వెంకన్న , మల్లయ్య, నర్సయ్య, రాములు, గణేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

టైలర్లకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందించాలి



నవతెలంగాణ- మునుగోడు

ఏళ్ల తరబడి నుండి టైలరింగ్ వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న టైలర్ లను ఆదుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలను అందించాలని మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న కోరారు . బుధవారం ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టైలర్స్ డే వేడుకలను ఘనంగా సన్మానించారు. అనంతరం సీనియర్ టైలర్లను సాల్వతో ఘనంగా సన్మానం చేశారు . ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డాల్ఫిన్ శ్రీను మాట్లాడుతూ మారిన ఫ్యాషన్ ప్రపంచంలో దర్జీల పరిస్థితి దయనీంగా ఉందన్నారు. రెడీమేడ్ రంగం విస్తరించడంతో టైలరింగ్‌కు గిరాకులు లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. చేతివృత్తులను కాపాడుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందజేస్తే చేతివృత్తులకు చేతినిండా ఉపాధి అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ లక్ష్మీనా రాయణ , బండారి రఘు , మిర్యాల రవి , కె గోవర్ధన్ , అవ్వారి చంద్ర శేఖర్ , పి యాదయ్య , డి నరసింహ , పి కృష్ణయ్య , జె పెంటయ్య , ఆర్ సైదులు , ఎస్ శంకర్ , జి సైదులు, జీడిమడ్ల నరేష్ , బి అశోక్ తదితరులున్నారు.

టైలర్ల ఉపాధి అవకాశాలకు చర్యలు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు టౌన్: వృత్తినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న టైలర్లకు వృత్తి ఉపాధి అవకాశాలు



పెంపొందించేందుకు ప్రభుత్వం తరపు నుండి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చెప్పారు. ఆలేరు పట్టణంలో బుధవారం బీసీ కాలనీ కమ్యూనిటీ హాల్లో ప్రపంచ టైలర్ డే దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టైలర్ వృత్తి ఎంతో ప్రాముఖ్యమైనదని, కార్పొరేట్ వ్యవస్థ వచ్చినప్పటికీ గ్రామీణ ,పట్టణ ప్రాంతాలలో టైలర్ ల ప్రాధాన్యత ఉందన్నారు. వృత్తి నైపుణ్యతతో దర్జీ, ప్రతి ఒక్కరిని దర్జాగా నిలుపుతున్నాడు అన్నారు. వివాహాది, శుభకార్యాలకు ప్రతి ఒక్కరూ దర్జీ వద్ద బట్టలు కుట్టించుకోవడం సహజమని పేర్కొన్నారు.ఆలేరు పట్టణంలో టైలర్ల కొరకు , టైలర అసోసియేషన్ స్థలం ఇవ్వడంతోపాటు, భవన నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆహ్వానితులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి టైలరసోసియేషన్ అధ్యక్షులు ఎండి ఖలీల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వి శంకరయ్య, ఎంపీపీ జి.అశోక్, వెంకటేశ్వరరాజు, ఎజాజు, టైలర్లు యాకుబుస్వామి, కటకం రాజు, వెంకటాచలం, రాచర్ల నరసింహులు, వేప్పటి నరసయ్య, వెంపటి రమేష్, దామోదర్, భానువాస్, సర్వర్, నాజీర్, ఆంజనేయులు, వెంకటేష్, నరసింహులు, మనోహర్, శారద, కీర్తి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఆందోల్ మైసమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో ఆందోల్ మైసమ్మ ఆలయాన్ని బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన ఎమ్మెల్యేకి వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటాన్ని ఆలయ అర్చకులు అందజేశారు. అనంతరం నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించే సంత్ శ్రీ సేవాలాల్ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ నేత యువజన కాంగ్రెస్ నాయకుడు పెద్దగోని రమేష్ గౌడ్ ఆందోల్ మైసమ్మ వారి దర్శనం చేసుకున్నా వారిలో ఉన్నారు.



డిగ్రీ ఫలితాల్లో జాగృతి కళాశాలకు మొదటి ర్యాంక్

భువనగిరి: విద్యార్థులు నిరంతర కృషి మరియు దృఢ సంకల్పం తో అద్భుత ఫలితాలు సాధించ వచ్చు అని జాగృతి విద్యార్థులు మరొక సారి రుజువు చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డా.బొజ్జ సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రకటించిన ఒకటి, మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలలో జాగృతి విద్యార్థులు అత్యధికంగా 6 మంది విద్యార్థులు 10/10 గ్రేడ్ పాయింట్లు సాధించి యూనివర్సిటీ మొదటి ర్యాంక్‌ను సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో మాట్లాడారు. బీకాం చివరి 6వ సెమిస్టర్ చదువుకున్న పాద రాజు యామిని ఇప్పటి వరకు 1వ సెమిస్టర్ నుండి 5వ సెమిస్టర్ వరకు తను రాసిన ప్రతి సెమిస్టర్ పరీక్షలలో వరుసగా 5వ సారి 10/10 గ్రేడ్ పాయింట్లు సాధించారన్నారు. ఇట్టి ఫలితాలలో పది పది పాయింట్లు పి యామిని-బీకాం, డి శ్రావణి, వై దినేష్, టి స్వాతి, జి ప్రీతి, ఎస్ లక్ష్మిలు గ్రేడ్లు, 176 మంది విద్యార్థులు 9వ గ్రేడ్ పాయింట్ల కంటే అధికంగా సాధించారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులను ప్రత్యేకంగా గోల్డ్ మెడల్స్ మరియు సిల్వర్ మెడల్స్ తో అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీ. మల్లేశం, కేజీ అండ్ పీజీ విద్యా సంస్థల చైర్మన్ శ్రీ గింజల రమణ రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ ఏ.మణిపాల్ రెడ్డి, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



జర్నలిజంలో గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ బంటు కృష్ణ

- గవర్నర్ తమిళ్ సై చేతుల మీదుగా అందుకున్న పీహెచ్‌డీ పట్టా, గోల్డ్ మెడల్

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేటకు చెందిన సీనియర్ ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణ జర్నలిజం లో గోల్డ్ మెడల్ సాధించారు. బుధవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ 16 వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై చేతుల మీదుగా జర్నలిజం విభాగంలో పీహెచ్‌డీపట్టా, గోల్డ్ మెడల్ అందుకున్నారు. 'తెలుగు న్యూస్ చానల్స్ లో ఉదయం ప్రసారమయ్యే రాజకీయ చర్చలు - ఒక అధ్యయనం' అన్న టాపిక్ పై బంటు కృష్ణ పరిశోధన పూర్తి చేశారు. 2016-17 సంవత్సరానికి గాను పి హెచ్. డి జర్నలిజం విభాగంలో యూనివర్సిటీ టాపర్ గా నిలవడంతో కృష్ణను గోల్డ్ మెడల్ వరించింది. తనకు గోల్డ్ మెడల్ రావడానికి సహకరించిన పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్స లర్ తంగేడ కిషన్ రావు కు, రిజిస్ట్రారు ఆచార్య బట్టు రమేష్ కుమార్ కు, గైడ్ కడియాల సుధీర్‌కుమార్‌కు విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి, మిత్రులు, బంధువులకు ఈ సందర్భంగా బంటు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. తాను సాధించిన ఈ ఘనతను జన్మనిచ్చిన అమ్మ అయ్యకు, సమీకరించు బోధించు, పోరాడు అన్న భారత రాజ్యాంగ నిర్మాత, స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అంకితమిస్తున్నట్టు చెప్పారు. జర్నలిజంలో బంగారు పతకం సాధించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్న కృష్ణ ను పలువురు అభినందించారు.

ఏఈపై చర్యలు తీసుకోవాలని రైతుల ఆందోళన

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



బోరు మోటార్ల కోకనెక్షన్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న ఏఈపై చర్యలు తీసుకోవాలని మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన రైతులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా పుట్టపాక గ్రామానికి చెందిన సుక్క మారయ్య అనే రైతు మాట్లాడారు.జనవరి 25న రైతు బోరు మోటర్ కనెక్షన్ ఇవ్వాలని ఏఈ కి దరఖాస్తు చేశానన్నారు.నాలుగు పోల్స్ పడతాయని రూ. 54 వేలు ఖర్చవుతాయని ఎస్టిమేషన్ వేసినట్లు చెప్పారు. వ్యవసాయం చేసుకొని బతుకుతూ ఒకటి, రెండు ఎకరల భూమి సాగు చేసుకునే రైతులం రూ.57,330లు ఎక్కడి నుండి తెచ్చి కట్టగలుగుతామనీ ఆవేదన వ్యక్తం చేశారు.సంవత్సరాల తరబడి కష్టపడితే కానీ రాణి రూ.57,300లు ఎట్లా కట్టాలని వాపోయాడు. ఏఈ కి డ్యూటీ మీద అవగాహన లేకపోవడం వల్ల కట్టర్ గా పని చేయాల్సిన వ్యక్తిని ఆఫీసులో కూర్చోబెట్టి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఎస్టిమేషన్స్ వేయిస్తుందని ఆరోపించారు.తమ సమస్య పరిష్కారం కోసం కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుక్క మారయ్య, బరగాల ముసలయ్య, సుక్క పెద్ద ముత్తయ్య, సుక్క చిన్న ముత్తయ్య, రాములు, సత్తయ్య, సంతోష, ఎల్లయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మానవాళికి సైన్స్ మాత్రమే రక్ష : జేవీవీ

నవతెలంగాణ -నకిరేకల్



మానవాళికి సైన్స్ మాత్రమే రక్ష అని జెవివి రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం మండలం లోని నోముల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెవివి ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం నుండే బాలబాలికల్లో పాలకులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అమూర్త భావనలను, మూఢనమ్మకాలను పెంపొందించడం వల్ల వారిలో మూఢనమ్మకాలు పెరుగుతూ శాస్త్రీయ వైఖరులు తగ్గుతున్నాయన్నారు. ఈ తరుణంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి దేశ ప్రజలలో శాస్త్రీయ వైఖరులు పెంపొందించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఆధునిక మానవాళి అనుభవిస్తున్న అన్ని సౌకర్యాలకు మూలం సైన్స్ అని పేర్కొన్నారు. అంతరిక్షయానం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన్ని మనం వాడుతున్నామన్నరు. ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి నుండి ప్రజలను కాపాడింది సైన్స్ మాత్రమే కానీ ఏ మత విశ్వాసాలు, మూడనమ్మకాలు ప్రజలను కాపాడలేదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎస్. సుందరి, ఉపాధ్యాయులు ఎం. కవిత, పి. జ్యోతి, ఎస్. లక్ష్మి, పి.పద్మ, ఎ .వెంకటయ్య, బి. వెంకటయ్య, కృష్ణ, చిన్న యాదగిరి, గోపీనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 6,180 మంది హాజరు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలో (తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం) మొత్తం 6575 విద్యార్థులకు గాను 6180 విద్యార్థులు పరీక్షకు హాజరు అయినారని, 395 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయని జిల్లా నోడల్ అధికారి సి రమణి తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

సైన్స్‌ను ఆచరించడం ఆవిష్కరణలకు మార్గం

- ఎంజీయూ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి

నవతెలంగాణ -నార్కట్‌పల్లి



సైన్స్ ను ఆనందిస్తూ, ఆచరించడం వల్ల నూతన ఆవిష్కరణలకు మార్గమని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి. పేర్కొన్నారు.మహాత్మా గాంధీ విశ్వవిద్యా లయం సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవానికి ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, , సిసిఎంబి ప్రధాన శాస్త్రవేత్త డా అరవింద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సమాజానికి సైన్స్ అక్షయపాత్రగా, సహేతుకంగా పరిశీలించి , పరీక్షించి పరిశోధించి అద్భుతమైన బహుమానాలను అందించిందన్నారు.నేటి సమాజం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను సైన్స్ ద్వారా పరిష్కారాలు కనుగొనేందుకు ఉన్నత విద్య సంస్థలపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ప్రధాన వక్త డా అరవింద్ కుమార్ రోల్ ఆఫ్ ఏపీ జెనెటిక్స్ ఇన్ స్ట్రెస్ ఇండ్యూస్డ్ సస్సెటబిలిటీ టు క్రానిక్ డిసీజెస్ ఇంక్లూడింగ్ మెంటల్ డిజార్డర్స్ " అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం సైన్స్ డీన్ ఆచార్య వసంత సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను సర్ సివి రామన్ ప్రయోగాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముందు సైన్స్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన వృక్షశాస్త్ర ప్రయోగశాలను ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం సైన్స్ కళాశాల ప్రాంగణంలో సైన్స్ ఫెయిర్ ను విద్యార్థులు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు పలు రకాల నమూనాలను రూపొందించి వివరించారు.సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రేమ్ సాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ డీన్ ఆచార్య వసంత, అధ్యాపకులు డా దోమల రమేష్ డా కళ్యాణి డా జ్యోతి డా ప్రశాంతి డా తిరుమల డా హైమావతి డా ఉపేందర్ రెడ్డి, రమేష్, ఆంజనేయులు మశ్చీందర్, వాగ్దేవి, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలగిరి మార్కెట్‌చైర్మెన్‌గా పాలకుర్తి రామతారరాజయ్య

నవతెలంగాణ-తిరుమలగిరి

త్వరలో పార్లమెంట్ ఎన్నికల తేదీలు సమీపిస్తుండడంతో ఏ క్షణాన్నైనా ఎన్నికల కోడ్ పడే అవకాశం ఉన్నందున ముందస్తుగా తుంగతుర్తి నియోజకవర్గంలోని నాలుగు మార్కెట్ కమిటీలకు పాలకవర్గాన్ని నియమించేందుకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కసరత్తు చేస్తున్నారు.ఇప్పటికే తనదైన శైలిలో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్‌రెడ్డి సహకారంతో తుంగతుర్తి నియోజకవర్గంలో పట్టు సాధించేందుకు శాసనసభ్యులు ఎంతో కృషి చేస్తున్నారు.తాను వెళ్లే ప్రతి కార్యక్రమానికి పార్టీలోని సీనియర్లతో పాటు జూనియర్లను కలుపుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.దీంతో ఎమ్మెల్యేకు పార్టీ వర్గాలు గుర్తింపునిస్తున్నాయి.కాగా నియోజకవర్గంలో నాలుగు మార్కెట్ కమిటీలకు చైర్మన్ లను ఎమ్మెల్యే ప్రకటించగా అందులో నియోజకవర్గంలోని తిరుమలగిరి మార్కెట్‌కు మండల పరిధిలోని గుండెపురి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్



నాయకులు పాలకుర్తి రాజయ్య సతీమణి రామతార పేరును ఎమ్మెల్యే ప్రకటించారు. దీంతో సీనియర్లకు తగు ప్రాధాన్యత ఇచ్చినట్టవుతుంది. పాలకుర్తి రాజయ్య గత 50 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్త నుండి సర్పంచ్‌గా,జెడ్పీటీసీగా,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పలు పదవులు నిర్వహించి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారు.మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి ముఖ్య అనుచరుడిగా పేరున్న పాలకుర్తి రాజయ్యకు మాజీమంత్రి సహకారంతో మార్కెట్ చైర్మెన్ పదవిని దక్కించుకున్నారు. కాగా తిరుమలగిరి మండలంలో కాంగ్రెస్‌లో రాజయ్య సతీమణి రామతార పేరును ప్రకటించగానే కొంతకాలంగా పార్టీనీ నమ్ముకుని పనిచేసిన వారు అసంతృప్తికి లోనయ్యారు. తాము పదేండ్లుగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ఆనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో లేకపోయినా తాము కార్యకర్తలకు అండగా ఉంటూ ఎంతో కృషి చేసినా తమకుః అవకాశం కల్పించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఏది ఏమైనా ఎమ్మెల్యే మందుల సామేలు అందర్ని సమన్వయపరిచే ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.అలాగే తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా నూతనకల్ మండలానికి చెందిన తీగల గిరిధర్‌రెడ్డితో పాటు శాలిగౌరారం మార్కెట్ కమిటచైర్మెన్‌గా పాదూరి శంకర్‌రెడ్డిని నియామకం చేసినట్లు తెలుస్తోంది. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టులతోపాటు వైస్‌చైర్మెన్‌ను ఎంపిక చేసేందుకు స్థానిక శాసన సభ్యులు మందులసామేలు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పార్టీలోని అన్ని వర్గాలతో చర్చించి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.



మల్టి పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోలె సత్యనారాయణ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కొత్త పల్లి, అనంతరం గ్రామపంచాయతీ కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయనా మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో గ్రామపంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని 34 రోజులు నిరవధిక సమ్మె చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి కార్మికులను కేటగిరీల వారీగా కొనసాగిస్తామని , బిల్ కలెక్టర్, కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. హామీని అమలు చేసి కార్మికులపై తమ చిత్తశుద్ధిని ప్రదర్శించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సోషల్ మీడియా జిల్లా బాధ్యులు ఇరిగి ఎల్లేష్, మండల నాయకులు పెరిక రాంబాబు, దోనపల్లి మల్లేష్, చినపాక మారయ్య, పెరిక కళావతి సైదమ్మ, ఉపేందర్, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం

సతెలంగాణ -అర్వపల్లి

ఆయిల్ ఫామ్ తోటల సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని తుంగతుర్తి డివిజన్ ప్రాంతీయ ఉద్యాన శాఖ అధికారి వి.స్రవంతి అన్నారు. మండలంలో కాసర్ల పహాడ్ తిమ్మాపురం కొమ్మల సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించారు. నీటి వస్తున్న రైతులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగపరచుకొని ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఆయిల్ ఫామ్ తోట లను రైతు లు మూడు సంవత్సరాలు పోషించినట్లు అయితే 30 సంవత్సరాలు ఆ చెట్లు ద్వారా రైతు ఆదాయం పొందవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో పతాంజలి ఆయిల్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ వి .శశికుమార్, ఫిల్డ్ సూపర్ వైజర్ రంగు ముత్యంరాజు, డ్రిప్ కంపెనీ సిబ్బంది సైదులు, నర్సింహా పాల్గొన్నారు.

ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎస్సీ స్టడీ సర్కిల్స్‌లో గ్రూప్-వన్, బ్యాంకింగ్, ఆర్ఆర్‌బి, యస్‌యస్‌సి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే భర్తీ చేయబడే ఇతర ఉద్యోగాల పోటీపరీక్షల శిక్షణ కొరకు నోటిఫికేషన్ గడువు మార్చి ఆరవ తేదీతో ముగియనుందని తెలిపారు. యాదాద్రి-భువనగిరి జిల్లాకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని నల్గొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ స్టడీ సర్కిల్లలో ప్రవేశానికై ఎంపిక, పోటీ పరీక్ష ద్వారా నిర్వహించబడుతుంది. స్టడీ సర్కిల్ వెబ్సైట్ http://tsstudy-circle.co.inలో దరఖాస్తు చేసుకొనవచ్చని తెలిపారు. ఆఖరి తేదీ మార్చి 6కాగా, మార్చి 7 నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చును. పరీక్ష మార్చి 10న నిర్వహిచనున్నారు. మార్చి 18 నుంచి ఆగస్టు 17 శిక్షణ ఉండనున్నట్టు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల నలభై నాలుగేళ్ళలోపు, మూడులక్షలలోపు కుటుంబ ఆదాయం కలిగిన అభ్యర్థులు ఈ ప్రవేశపరీక్షకై దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని చెప్పారు. అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులందరూ కులం సర్టిఫికెట్, ఒక సంవత్సరం నిండనటువంటి ఆదాయం సర్టిఫికెట్, డిగ్రీ సర్టిఫికెట్, వయసును తెలిపే పదో తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్, అంగవైకల్యం సర్టిఫికెట్ (వర్తించేవారికి మాత్రమే) లను సిద్ధం చేసుకుని స్టడీ సర్కిల్ వెబ్‌సైట్ http://.tsscstudycir-cle.co.in నందు అప్లై చేసుకోవాల్సిందిగా నల్గొండ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తెలియజేశారు. పూర్తి వివరాలకు 8465035932, 9603167257, 9010895239 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించండి : ఎమ్మెల్యే

నవతెలంగాణ -నకిరేకల్



విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. బుధవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించి ఆయన మాట్లాడారు. అనంతరం విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అదేవిధంగా సెయింట్ ఆన్స్ పాఠశాలలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్‌చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్‌చైర్మెన్ కోతి సంపత్‌రెడ్డికి పట్టణంలోని రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం అభినందనలు తెలియజేసి సన్మానించింది. స్నేహశీలి, నిరాడంబరుడు సంపత్‌రెడ్డి మున్సిపల్ వైస్‌చైర్మెన్‌గా ఎన్నిక కావడం తమకెంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ, జొన్నలగడ్డ గోవిందు, భద్రాచలం, కస్తాల వీరబాబు ,దాసరి సుకన్య, ములకలపల్లి శ్రీను, గోపబోయిన వెంకటేశ్వర్లు,గొట్టెముక్కుల రాము, మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు
కనీస వేతన జీవోను అమలు చేయాలి

- వ్యకాస రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య

నవ తెలంగాణ -నకిరేకల్



ప్రజలందరికీ తిండి పెడుతూ దేశ సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలునిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. నాగయ్య విమర్శించారు .బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణం లోని అమరవీరుల భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2012లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సవరించిన కనీసం వేతన జీవో మాత్రమే నేటికీ అమలు అవుతుందన్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన పదేళ్లలో ఈ జీవోను సవరించకపోవడం మూలంగా కనీస వేతనాలు పెరగకుండా పోయాయని ఆయన ఆరోపించారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వ్యవసాయ కార్మికుల దినకూలి వేతనాలను పెంచాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉందన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం వేతన జీవోను సవరించి అమలకు పూనుకోవాలని కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి ఏడాదికి12 వేల కోట్లు ఆర్థిక సహాయంవెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. చింతపల్లి నూర్దు మారయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారి ఐలయ్య, జిల్లా నాయకులు సరోజ, కత్తుల లింగస్వామి, సిరిపంగి ఆంజనేయులు, లకపాక రాజు, నాయకులు లింగయ్య, మర్రి బక్కయ్య, కర్ర బాలయ్య, అంజనేయులు, ఎల్లయ్య, అయ్యన్న, భిక్షం, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ -మిర్యాలగూడ

పట్టణకేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఎల్ ఏ బత్తుల లక్ష్మా రెడ్డి, ఎంఈఓ బాలాజీ నాయక్, 20వ వార్డ్ కౌన్సిలర్ శేఖర్ రెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరైన సైన్స్ఎక్స్‌పో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ ఏ విద్యార్థులు తయారు చేసిన ఎక్సిబిట్ లను సందర్శించి విద్యార్థులను ప్రశంసించారు. విద్యార్థులలో దాగి ఉన్న కళా నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమన్నారు. రాబోయే తరం లో సైన్స్ యొక్క ప్రాధాన్యతను గురించి ఎంఈఓ బాలాజీ నాయక్ విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ శ్రీధర్, శ్రీ విద్య,డిజీఎం సుధాకర్,కో-ఆర్డినేటర్ సుజన్ రాథోడ్,సుజిత, ప్రిన్సిపాల్ శ్రీనివాసాచారి, వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్, డీన్ సత్యనారాయణ, సి-బ్యాచ్ ఇంచార్జి వీరయ్య,ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అదేవిధంగా స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ లో గల శ్రీ చైతన్య పాఠశాలలో వన్ టౌన్ సి.ఐ ప్రసాద్ సైన్స్ ఎక్స్‌పో ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుసుమ, డీన్ నాగరాజు,ఇన్‌చార్జి ఝాన్సీ, స్వరూప, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. స్థానిక కేశవనగర్ కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాలలో నల్గొండ జిల్లాఆర్ఐ సుజిత సైన్స్ ప్రదర్శననుప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. శ్రీనివాసాచారి,ఐపీల్ ఇనచార్జి ఏ. శ్రీనివాస్ గారు డీన్ సోమయ్య,కృష్ణ, సురేష్,నరసింహులు, విష్ణు, బాలాజీ, మహేష్, సుకన్య, ధనలక్ష్మి, రజిని శ్రీనివాస్, నవాజ్, నజీర్ పాల్గొన్నారు.

హామీలను అమలు చేయని బీజేపీని ఓడించాలి

- మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి



నవతెలంగాణ- దేవరకొండ

పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని బీజేపీని ఓడించాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో ఆ పార్టీ నియోజకవర్గ సమితి సమావేశంలో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాలలో దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం హామీని అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేసి, సాగునీరు అందించాలని కోరారు. దేపా సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,నియోజకవర్గ సమితి సభ్యులు ఎండి మైనోద్దీన్, తూం బుచ్చిరెడ్డి, ఎస్. కానక చారి,కుంభం జయరాములు, యసాని పాండురంగ రెడ్డి,నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, బొమ్మ అచ్చయ్య జూలూరి వెంకట్రాములు,నూనె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టైలర్లకు అండగా ఉంటా :ఎమ్మెల్యే వీరేశం

నవ తెలంగాణ- నకిరేకల్



టైలర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వారికి అండగా ఉంటానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. టైలర్స్ డే దినోత్సవం సందర్భంగా స్థానిక మెయిన్ సెంటర్ లో ఎమ్మెల్యే జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాజుల సుకన్య, టైలర్ల సంఘం గౌరవాధ్యక్షుడు సామల సత్యనారాయణ, అధ్యక్షుడు వనం నరేందర్, ఉపాధ్యక్షులు చిట్యాల దావీద్, ప్రధాన కార్యదర్శి కాటబత్తిని రమేష్, కోశాధికారి పెండెం యాదగిరి, సహాయ కార్యదర్శి కర్నాటి ధర్మయ్య, కార్యవర్గ సభ్యులు రాపోలు కృష్ణ, ఏలే వెంకన్న, పెండెం జనార్ధన్, ఎండి అబ్దుల్ హమీద్, కొప్పు రవి తదితరులు పాల్గొన్నారు.



అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే

నవతెలంగాణ -దేవరకొండ

నియోజకవర్గంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని తెలుగు పల్లి గ్రామంలో రూ .10 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బొడ్రాయి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాను యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, సిరందాసు కృష్ణయ్య, పిసిసి సభ్యులు జాల నరసింహారెడ్డి ,డాక్టర్ వేణుధర్ రెడ్డి ,కో ర్ర రామ్ సింగ్ నాయక్, సిరాజ్ ఖాన్, కిన్నెర హరికృష్ణ , రుక్మారెడ్డి ,వెంకటేశ్వరరావు, యాదయ్య, వెంకటయ్య ,మహేందర్, అజయ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ఆదాయం రూ.01,18,838

నవతెలంగాణ-హుజూర్‌నగర్

స్థానిక ఫణిగిరి గట్టుపై ఉన్న సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రూ.01,18,838 ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో కొండారెడ్డి తెలియజేశారు.కేవీ.చలపతిరావు సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు నరసింహ ఆచార్యులు స్థానాచార్యులు దామోదరాచార్యులు, భక్తులు శ్రీనివాస్, గుండా రమేశ్, సీత, కృష్ణ, కంబాల శ్రీనివాస్, భద్రయ్యాచారి తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా డంపింగ్ యార్డులు

- కానరాని సేంద్రియ ఎరువులు, వానపాముల ఉత్పత్తి
- ప్రజాధనం దుర్వినియోగం?
- పాత బావులు, గుంతల్లో చెత్త పారబోత
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు



నవతెలంగాణ-చివ్వెంల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్, అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారేతప్ప ఆచరణలో అందుకు విరుద్ధంగా ఉంది.రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాశయంతో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారాయి. గ్రామాల్లో సేకరించిన చెత్తతో సేంద్రియఎరువులు తయారు చేసి పంచాయతీలు ఆదాయం పొందాలనే సదుద్దేశంతో వీటి నిర్మాణం చేపట్టారు.కానీ ఎక్కడా వినియోగంలో ఉన్నట్లు కనిపించడం లేదు.చివ్వెంల మండలపరిధిలోని గ్రామాల్లో 31 డంపింగ్ యార్డులు నిర్మించారు. ఒక్కో డంపింగ్ యార్డ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2.50 లక్షలు ఖర్చు చేసింది. మండలంలో ఒకటి, రెండు గ్రామాల్లో మాత్రం డంపింగ్‌యార్డులు వినియోగంలో ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా అన్నిచోట్ల నిరుపయోగంగా ఉన్నాయి.డంపింగ్ యార్డ్‌లో తడి,పొడి చెత్తను వేరు చేసి ఎరువులు తయారీతో పాటు వానపాములను ఉత్పత్తి చేయాలని వీటిని నిర్మించారు. ఇక్కడ తయారైన ఎరువును రైతులకు విక్రయిస్తే పంచాయతీకి కొంత ఆదాయం సమకూరుతుంది. కానీ చెత్తతో ఎరువులు తయారు చేస్తున్న ఘటనలు ఏ ఒక్క గ్రామంలో మచ్చుకైనా కనిపించడం లేదు.డంపింగ్‌యార్డుకు చెత్తను తీసుకురావడం గ్రామాల సమీపంలోని పాడుబడిన వ్యవసాయబావుల గుంతల్లో పడేస్తున్నారు.అయినా పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.డంపింగ్ వార్డులలో చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీ, వానపాముల ఉత్పత్తి చేసే విధానం గురించి గతంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చినట్లు సమాచారం.పంచాయతీ కార్యదర్శులు దాని గురించి పట్టించుకున్న పాపానపోలేదు. లక్షలాది రూపాయల,ప్రజాధనం ఖర్చు చేసి నిర్మించిన డంపింగ్ యార్డను వినియోగించుకోలేకపోతున్నారు.మండలంలోని కొన్ని గ్రామాల్లో ఊరు పొలిమేరల వద్ద, ఎస్సారెస్పీ కాలువల పక్కన చెత్త కుప్పలు దర్శనమిస్తున్న పట్టించుకునేవారే లేరని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. డంపింగ్ యార్డ్ నిర్మించడమే తప్ప వాటి వల్ల గ్రామపంచాయతీలకు ఎంత ఆదాయం సమకూరిందని, గ్రామ సభలలో తెలియజేసే అధికారులు లేరని విమర్శలు వినిపిస్తున్నాయి.. ప్రభుత్వం ఏదైనా కార్యక్రమం ఏర్పాటు చేస్తే హడావిడి చేసి డంపింగ్ యార్డ వద్ద ఫోటోలు దిగి వెళ్లిపోవడమే తప్ప. డంపింగ్ యార్డులో సేంద్రియ ఎరువులు తయారు చేస్తున్నారా లేదా అనిఅటువైపు కన్నెత్తి చూసేవారు లేకుండా పోయారని ప్రజలు ఆరోపిస్తున్నారు.అంతా జిల్లా స్థాయి అధికారులకు తెలిసిన ముడుపులకు తలొగ్గి గ్రామపంచాయతీ కార్యదర్శులపైన చర్యలు తీసుకోకుండా వెనకేసుకొని వస్తున్నారానే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇకనైనా పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు ప్రజాధనం వృధా కాకుండా గ్రామాలలో తడి పొడి చెత్తలను సేకరించి, చెత్తను వేరుచేసి డంపింగ్‌యార్డులో సేంద్రియ ఎరువులు తయారుచేసి రైతులకు అందించాలని పలువురు కోరుకుంటున్నారు.

డంపింగ్‌యార్డులను నిరుపయోగంగా ఉంచకూడదు
చివ్వెంల ఎంపీడీఓ-సంతోష్



మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజాధనం వృధా కాకుండా డంపింగ్ యార్డులో సేంద్రియ ఎరువులు తయారు చేయాలి.గ్రామాలలో తప్పనిసరిగా తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్‌యార్డులకు తరలించాలి.డంపింగ్ యార్డ్స్ నిరుపయోగంగా ఉంటే చర్యలు తీసుకుంటాం.



వైస్ ఎంపీపీగా అవ్వారు గీతా శ్రీనివాస్

నవతెలంగాణ - చండూరు

చండూరు వైస్ ఎంపీపీ గా గట్టుప్పల-1 ఎంపీటీసీ అవ్వారు గీతాశ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారి శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో ఉపాధ్యక్ష ఎన్నికను నిర్వహించారు. ఈ ఎన్నికలో మొత్తం 10 మంది ఎంపీటీసీల కు గాను 7గురు బి ఆర్ ఎస్ ఎంపీటీసీలు హాజరుకాగా,3గురు కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు సమావేశానికి గైర్హాజరయ్యారు. కోరానికి సరిపడ సభ్యులు సమావేశానికి హాజరుకావడంతో ఉపాధ్యక్ష ఎన్నికను నిర్వహించారు. సమావేశానికి హాజరైనవారిలో తెరటపల్లి ఎంపీటీసీ గోరిగే సత్తయ్య ,అవ్వారు గీతా శ్రీనివాస్ ను ఉపాధ్యక్షురాలిగా ప్రతిపాదించగా,గట్టుప్పల-2 ఎంపీటీసీ చెరుపల్లి భాస్కర్ ఆమెను బలపరిచారు.దీంతో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలిగా ఆమె ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించి అనంతరం ఆమెతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ తదితరులు పాల్గొన్నారు.



శ్రీనవభారత్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-భువనగిరి

మహాత్మ గాంధీ వర్సిటీ మంగళవారం ప్రకటించిన డిగ్రీ 5వ మూడవ మొదటి సెమిస్టర్ ఫలితాలు స్థానిక శ్రీ నవభారత డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు ఐదుగురు పదికి పది ఎస్‌జిపిఎల్ సాధించి యూనివర్సిటీ స్థాయి ప్రథమ స్థానంలో నిలిచి తమ సత్తాచాటారని కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రబాకర్ గౌడ్ తెలిపారు. బండ శ్రీవల్లిక హమీం సుమాయ ఉదయ సాహితి సిద్ధవత్తుల సృజన వల్లపు మానస తోపాటు 53 మంది 9.50 ఎస్‌జిపిఏ 147 మంది 9 ఎస్‌జిపిఏ లు సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ వైస్ ప్రిన్సిపల్ ఎల్లేష్ ,అకాడమిక్ కోఆర్డినేటర్ రమేష్, టాస్క్ కోఆర్డినేటర్ ఏ ఓపూల్ చంద్ అధ్యాపకులు స్వామి, భరద్వాజ్, పద్మ , శ్రీదేవి అభినందించారు.

అదనపు జిల్లా కోర్టు లోక్ అదాలత్ సభ్యులుగా చల్లా కృష్ణయ్య, కమతం నాగార్జున

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని రెండో అదనపు జిల్లా కోర్టు లోక్ అదాలత్ సభ్యులుగా న్యాయవాదులు చల్లకృష్ణయ్య కమతం నాగర్జున నియమిస్తూ ప్రిన్సిపాల్ జిల్లా కోర్టు న్యాయమూర్తి రాజగోపాల్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.మార్చి 9న జరగనున్న లోక్‌అదాలత్‌లో సభ్యులుగా వీరు వ్యవహరించనున్నారు. అదేవిధంగా సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో లోక్‌అదాలత్ సభ్యులుగా జుట్టుకొండ సత్యనారాయణ, గొట్టే ప్రశాంత్ ,జూనియర్ సివిల్ కోర్టు లోక్ అదాలత్ సభ్యులుగా పాలేటి శ్రీనివాసరావు,బానోతు శంకర్‌నాయక్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్,జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ జాతరను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని బేతవోలు గ్రామంలో ప్రతి సంవత్సరం లాగానే ఈనెల 29న కనకదుర్గమ్మ జాతరను విజయవంతం చేయాలని గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు, ప్రజలు బుధవారం కోరారు.జాతరలో మొదటి రోజు ప్రభ బండ్లతో ఊరేగింపుగా కనకదుర్గమ్మను దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు.రెండవ రోజు కోలాట పోటీలు గ్రామంలో కొనసాగుతాయి.మూడవరోజు ఎడ్లపందాలు మొదటి రోజు ప్రారంభమై మూడవరోజు ఫైనల్‌గా రాష్ట్రస్థాయి ఎడ్ల పందాల జోరు జోరుగా కొనసాగడంతో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు మూడు రోజులు ఆసక్తిగా తిలకిస్తారు. ఈ మూడు రోజులలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోదాడ సీఐ రజితరెడ్డి, చిలుకూరు ఎస్సై సురభి రాంబాబు 100 మందితో పోలీసులతో భారీ బందోబస్తు మధ్య జాతరను ముగిస్తారు.

జలగం రామచంద్రయ్యకు ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు

నవతెలంగాణ-తిరుమలగిరి



2022, 2023 ఇంటర్నేషనల్‌లో అవార్డ్స్ రివార్డ్స్ లో విజయ ఢంకా మోగించిన లయన్ జలగం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండలోని లయన్ భవన్‌లో ఏర్పాటుచేసిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో భాగంగా 2022, 23 సంవత్సరంలో తిరుమలగిరి మండలంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తనదైన శైలిలో వివిధ సేవా కార్యక్రమాలు చేసి ఉత్తమ అధ్యక్షులుగా పేరు తెచ్చుకున్న జలగం రామచంద్రయ్యగౌడ్ ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు, బెస్ట్ క్లబ్ సర్టిఫికెట్స్ అందుకున్నారు.ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ పిన్‌ను లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 సి, 2022, 23 సీనియర్ సిటిజన్స్ ఆనరింగ్ సరిగమ పద ని స అవార్డ్స్ ప్రెసెండింగ్ ఆఫీసర్ కన్నా పరశురాములు, గవర్నర్ 2022,23 ఎన్ వెంకటేశ్వరరావు, డిస్టిక్ గవర్నర్ చీఫ్ గెస్ట్ లయన్ దీపక్ బట్టచారి, జి గ్యాట్ లీడర్ తీగల మోహన్‌రావు,మల్టిపుల్ కౌన్సిల్ చైర్మెన్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత రామచంద్రయ్యగౌడ్ మాట్లాడుతూ వారి పెండ్లిరోజే అవార్డు రావడం ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు.లయన్స్ క్లబ్ సభ్యులందరి సహకారంతో మరియు కార్యదర్శి ఐత శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్ యాదవ్ సహకారంతో అందుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మంద పద్మా రెడ్డి, కార్యదర్శి కే. లక్ష్మయ్య, ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్, లయన్ గణేష్, లక్ష్మణ్, మాజీ కార్యదర్శి ఐతా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో నేర్చుకున్న అంశాలను తప్పక పాటించాలి

- సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీనివాస్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను తూచా తప్పక పాటించాలని సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీనివాస్ సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి, హైదరాబాద్ వారి ఆదేశానుసరం ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని షెడ్యూల్డ్ కులముల ఏఎస్డబ్ల్యూఓలు, వార్డెన్లకు బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఒక రోజు శిక్షణా కార్యక్రమం(ఓరియంటేషన్ ప్రోగ్రాం) నిర్వహించారు. ఈ శిక్షణ లో విద్యార్థులకు కౌమారా దశలో వచ్చే సమస్యలు, భావోద్వేగాల నియంత్రణ, సమస్యల నిర్వహణ, పరీక్షల భయము, ఒత్తిడి నిర్వహణ, మానసిక ఆరోగ్యం, స్వీయ హాని, నిరాశ, ఆహార భద్రత, ఆత్మహత్య ఆలోచనలు తదితర అంశాల పైన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ యం. జైపాల్ రెడ్డి, కే. లత సూర్యాపేట జిల్లా, మానసిక నిపుణులు డా. విజయ్ కుమార్, డా. శివ కుమార్, స్త్రీ ఆరోగ్య సంరక్షకులు డా. అరుంధతి, డా. సుందరి, ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ కుమారి స్వాతి, షి-టీం ఎస్సై కోటేష్, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరు టౌన్



రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్‌హెచ్ హైవే అధికారులు సంబంధిత కాంట్రాక్టర్లతో తగు చర్యలు తీసుకోవాలని ఆలేరు నియోజకవర్గం నాయకులు, మాజీ సర్పంచ్ సీసా మనోహర్ అన్నారు. ఆలేరు పట్టణం కందిగడ్డ తండా వద్ద, యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు స్టేజి వద్ద, పట్టణం, గ్రామాలలోకి ప్రవేశించే రోడ్డు, మూల మలుపుల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్ 163 యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు విలేజ్ క్రాసింగ్ వద్ద ఆలేరు నుండి పెద్ద కందుకూరు విలేజ్ కి యాదగిరిగుట్ట పోనీకి రైట్ సైడ్ తీసుకోనే క్రమంలో హైదరాబాదు నుండి వరంగల్ కు వెళ్లే వాహనాలు వచ్చే సమయంలో రోడ్డుకు మధ్యలో ఉన్న పూల చెట్లు వెహికల్స్, వాహనదారులకు కనబడడం లేదని పేర్కొన్నారు. రోడ్ల మధ్యలో ఎత్తుగా పెరిగిన మొక్కలు అడ్డుగా ఉన్నాయని వాటికి సరి చేయాలని వివరించారు. మొక్కలను వన్ ఫీట్ హైట్ వరకే మెంటనుచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్ ను కోరారు.

శ్రీ గాయత్రి విద్యార్థుల విజయదుందుబి

నవతెలంగాణ-చౌటుప్పల్



మహాత్మగాంధీ యూనివర్శిటీలో ప్రకటించిన 1వ, 3వ, 5వ సెమిస్టర్ ఫలితాల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోన శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయ దుందుభి మోగించారు. బీ.కామ్ కంప్యూటర్స్ మూడో సెమిస్టర్‌లో ఎమ్‌డి.హిమాయత్ 10/10 ఎస్‌జీపీఏ సాధించింది. మరో 35 మంది విద్యార్థులు 9 కంటే ఎక్కువగా ఎస్‌జీపీఏ సాధించారు. బుధవారం అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డిలు పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టపడి చదివి విజయవకాశాలు పొందాలని తెలిపారు. ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ చెన్నగాని అంజనేయులు, అధ్యాపకులు అనంతచారి, హరికృష్ణ, శ్రీను, సంతోష్‌కుమార్, తిరుమలేశ్, అనూష, జ్యోతి, సంధ్య, మల్లికార్జున్, పద్మ, నవీన్ పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ఈ-కేవైసీ గడువు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబ సభ్యుల పరిశీలన ప్రక్రియలులో భాగంగా ,రాష్ట్ర ప్రభుత్వం ఇకేవైసీ ని, రేషన్ కార్డులో ఉన్న పేర్లు కుటుంబంలో ప్రతి సభ్యుని వేలిముద్రలు కొరకు దాదాపు 6 నెలల నుండి రేషన్ డీలర్ ద్వారా ప్రతి సభ్యుడు నుండి వేలిముద్రల ప్రక్రియ ప్రారంభించారు. మిగిలిపోయిన ప్రతి ఒక్కరూ ఈనెల 29వ తేదీన గురువారం తప్పనిసరిగా వేలిముద్రలు వేయాలని సంబంధిత అధికారులు కోరుతున్నారు. వేలిముద్రల కొరకే గ్రామాలలో టాం టాం వేశారు. చివరి తేదీ కావడంతో వేలిముద్రలు వేయండి ప్రతి ఒక్కరు వెంటనే ఈ కేవైసీ ఆన్లైన్ ద్వారా వేలిముద్రలు చేయాల్సి ఉంటుంది.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేట

స్వపరిపాలన దినోత్సవంను జిల్లా కేంద్రంలోని మోంటిస్సోరి ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రణబోతు రవీందర్ రెడ్డి- సుజితలు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం వలన విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రిన్సిపాల్‌గా విజయ్, కరస్పాండెంట్ గా శివకుమార్,ఎంఈఓగా సహానా, తహసీల్దార్‌గా రజనీకుమారి, ఆర్డీవోగా ఇందూ, డీఈఓగా నాజియా, జాయింట్ కలెక్టర్‌గా ముస్కాన్, కలెక్టర్‌గా శ్రేయా, డీసీఎంఎస్ చైర్మెన్‌గా మణితేజ, ఎంఎల్‌ఏలుగా రాజేష్, భావన, చందు,ఎంపీలుగా సిద్దు, యశ్వంత్‌రెడ్డి,ఆర్జేడీగా సుర్యా, ఆరోగ్య శాఖ మంత్రిగా మానస, వ్యవసాయ శాఖామంత్రిగా అక్షయ, విద్యాశాఖ మంత్రిగా కీర్తి, హోంమంత్రిగా నేహ , డిప్యూటీ సీఎంగా స్ఫూర్తి, సీఎంగా అఖిల్, పీఎంగా దీపక్, గవర్నర్‌గా ప్రవీణ్,రాష్ట్రపతిగా అర్జున్ వేషధారణ గావించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం సుధాకర్‌రెడ్డి, సాగర్, వెంకటేశ్వర్లు, భాస్కర్, దేవేందర్, వెంకటేశ్వర్లు, వెంకన్న ,చంద్రకళ, రాజశ్రీ, ఉషా, స్రవంతి, జానకి, సృజన,శ్వేత, సునిత, ఇందిరా,సుమ, కల్యాణి,సుమలత, లక్ష్మీ,బేబీ,ప్రమీల, స్వర్ణలత, వర్ష పాల్గొన్నారు.

నవోదయ పాఠశాలలో...

స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక నవోదయ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మారంలింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయుటకు స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శాసనసభ్యులుగా ఎం.జోత్స్న, ఏ.శివ, మున్సిపల్ చైర్‌పర్సన్ గా డీ జోస్న, ప్రిన్సిపాళ్లుగా ఎండి మహీం, ఎండి షాగుప్త, వి.శృతి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

నవతెలంగాణ-నూతనకల్

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని విజయ మేరి ఉన్నత పాఠశాల నాగార్జున ఉన్నత పాఠశాల తో పాటు పరిధిలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులు స్వతహాగా పలు ప్రయోగాలను తయారు చేసి ప్రదర్శించారు..అనంతరం ప్రయోగాల ప్రదర్శన తిలకించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అభాగ్యులకు అండగా నిలవాలి

నవతెలంగాణ-చివ్వెంల



మానసిక వికలాంగులైన అభాగ్యులకు దాతలు అండగా నిలవాలని సూర్యాపేట లేడీస్ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు భువనగిరి చంద్రకళ కోరారు. కుడకుడలో గల ఆలేటి ఆటం వరల్డ్‌లో బుధవారం టైలర్స్ డే సందర్భంగా సూర్యాపేట లేడీస్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు అన్నదానం చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జగదీష్, కార్యదర్శి విజయ్ కుమార్, చంద్రశేఖర్, నాగ సంపత్, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, ఆయుష, లత, స్వాతి, అంజమ్మ, రాజుతదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-సూర్యాపేట



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారెంటీలు అమలు చేసిన సందర్భంగా బుధవారం స్థానిక 18 వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ మాలోత్ కమల చంద్రు నాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,దామోదర్‌రెడ్డి లకు ఆమె ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని కల్లూరు ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో కలెక్టర్‌గా ఉప్పెల్లి కీర్తన, డీఈవోగా శ్యామ శ్రీ, ఎంఈఓ గా సొల్లేటి నాగ చారి, ప్రధానోపాధ్యాయులుగా గజ గంటి తరుణ్ కుమార్ వ్యవహరించారు. అనంతరం విద్యార్థులు కోలాట నృత్యాలు తో అలరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియ్యాల వెంకట నరసయ్య ఉపాధ్యాయులు గోనె రామారావు, పసుపులేటి వెంకటేశ్వర్లు అంగన్వాడి టీచర్ విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-తుంగతుర్తి

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలపరిధిలోని వెలుగుపల్లి గ్రామ శివారులో 365 నేషనల్ హైవేపై మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై ఏడుకొండలు తెలిపిన వివరాల ప్రకారం. నూతనకల్ మండలం చిన్నెముల గ్రామానికి చెందిన అనంతుల నాగరాజు,అతని మిత్రుడు అనంతుల మహేష్ బైక్‌పై వారి గ్రామం నుంచి హైదరాబాద్కు వెళ్తుండగా సాయంత్రం వెలుగుపల్లి గ్రామశివారు వద్దకు రాగానే అర్వపల్లి నుంచి తుంగతుర్తి వైపు వస్తున్న లారీ అతివేగంగా ఎదురుగా వస్తున్న బైకును ఢీ కొట్టింది.దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి.చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ



నాగరాజు(28) బుధవారం మృతి చెందాడు.మృతుడి సోదరుడు యాకయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గౌరయ్యకు నివాళులర్పించిన దైద రవీందర్

నవతెలంగాణ -చిట్యాల టౌన్

మండలంలోని గుండ్రంపల్లి గ్రామంలో కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి గౌరయ్య బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, గుండ్రంపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ ,గుండ్రంపల్లి ఎంపీటీసీ దుబ్బ కుమార్ ,పద్మ ,గుండ్రంపల్లి మాజీ సర్పంచ్ ఏళ్ల బుచ్చిరెడ్డి ,దుబ్బ కుమారస్వామి, రాఘవరావు ,సంజీవరెడ్డి, అంజయ్య ,అంజిరెడ్డి ,స్వామి, ఎండి జబ్బర్ తదిపరులు పాల్గొన్నారు.

నీల నరసింహ మృతి బాధాకరం

నవతెలంగాణ-మర్రిగూడ

నీల నరసింహ మృతి బాధాకరమని దామెర భీమనపల్లి ఎంపీటీసీ సిలువేరు విష్ణు అన్నారు.బుధవారం మండలంలోని దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన నీల నరసింహ అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న ఆయన నరసింహ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపిమాట్లాడారు.గత సంవత్సరమే నరసింహ చిన్న కుమారుడు సత్యనారాయణ మృతి చెందారని,ఇంతలోనే కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న నరసింహ కూడా మృతి చెందడం ఆ కుటుంబాన్ని శోకసంద్రంలో ఉంచిందని విచారం వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. ఆయన వెంట సిరగోని రవి యాదవ్, సిలివేరు గిరి,యాదయ్య,రాము తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మర్రిగూడ

కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించినందుకు గాను బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండలనాయకులు రాందాస్‌శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య,మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్,పగడాల లింగయ్య,బిచ్చు నాయక్,అల్వాల్ రెడ్డి,సత్తిరెడ్డి, అంజయ్య, శేషగిరి, యాదయ్య,శేఖర్,శంకర్, సుధాకర్,అశ్వత్ పాష పాల్గొన్నారు.



శుభకార్యంలో పలువురు రాజకీయ నేతలు

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాది రమేష్ కుమార్తె శ్రీజ, భూషణ్ పెళ్లిరోజు వేడుకల్లో పలు రాజకీయ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పాల్గొన్న వారిలో బీజేపీ దళిత జిల్లా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య, నల్గొండ జిల్లా వికలాంగుల అధ్యక్షుడు జెల్లా.నరసింహ గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కురుమేటి వెంకటరమణ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య, గోరటి సాయిలు, గోరేటి శీను, మాజీ సర్పంచులు గౌని గీత జంగయ్య గౌడ్, రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, కురుమేటి బజారు, భీమయ్య, కురుమేటి లక్ష్మయ్య,కొండేటి రాములు తదితరులు ఉన్నారు.

పిట్టలదొర' కళారూపంతో...

నాటి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన నర్రా రాఘవరెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సమాజానికి హాస్యాన్ని, వ్యంగ్యాన్ని పంచిన కళారూపం పిట్టలదొర అని, 64 పగటివేషాలలో వ్యష్టి కళారూపంగా తీర్చిదిద్దబడి ప్రజలకు చేరువైందని నర్రా ప్రవీణ్ రెడ్డి అన్నారు. "రెండు తెలుగు రాష్ట్రాల్లో 'పిట్టలదొర' జానపద కళారూపం పరిశీలన : నర్రా రాఘవరెడ్డి 'లత్కోర్ సాబ్' కృతి – రాజకీయ సామాజిక దృక్పథం" అనే అంశంపై ఓ యూ రీసెర్చ్ స్కాలర్ నర్రా ప్రవీణ్ రెడ్డి పరిశోధనాత్మకంగా. కేరళ రాష్ట్రంలో జరిగిన కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడుతూ పిట్టలదొర కళారూప వైశిష్ట్యాన్ని తెలిపారు. పగటివేషాల ఉనికితో పాటు పిట్టలదొర పూర్వ నేపథ్యం, పదావిర్భావం, వేషాధారణ, వారి జీవన విధానాల గురించి తెలిపారు. పిట్టలదొర మాటల్లో గల చమత్కారం, వ్యంగం, హాస్యం గురించి సోదాహరణంగా విశ్లేషించారు. నాటి శాసనసభ ప్రతిపక్ష నేతగా ఉన్న నర్రా రాఘవరెడ్డి లత్కోర్ సాబ్ మాటలతో ఆనాటి



ప్రభుత్వ పథకాలలో, ప్రణాళికలలో గల లోటుపాట్లను ఎండగట్టాడని, ప్రజలను చైతన్యం చేయడానికి ఈ రూపాన్ని ఉపయోగించుకొని సఫలమయ్యాడని చెప్పారు. నర్రా రాఘవరెడ్డి పిట్టలదొర మాటలలోని ఆంతర్యాన్ని, స్వరూపాన్ని, పలుకుబడులను ఈ సందర్భంగా విశ్లేషించి చెప్పారు ప్రవీణ్. తదనంతరం గతంలో నర్రా రాఘవరెడ్డి రాసిన 'లత్కోర్ సాబ్' పుస్తకాల ప్రతులను పంచిపెట్టారు. కేరళరాష్ట్రంలో మలయాళ విశ్వవిద్యాలయం, మౌలానా కళాశాలలు సంయుక్తంగా నిర్వహించిన 30వ ఫోజిల్స్ జాతీయ వార్షిక సమావేశం, జానపదవిజ్ఞాన జాతీయ సదస్సులో పాల్గొని చేసిన ఈ పత్రప్రసంగంతో వివిధ రాష్ట్రాలకు చెందిన జానపద విజ్ఞానవేత్తలను నర్రా ప్రవీణ్ రెడ్డిఆకట్టుకున్నారు.

ఘనంగా సీవీ.రామన్ జయంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీవీ.రామన్ జయంతిని లయన్స్‌క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ పట్ల అవగాహన కోసం ప్రయోగాలు, వివిధ అంశాలపై జరిగిన పోటీ పరీక్షలలో గెలుపొందిన విద్యార్థులకు ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత కెమిస్ట్రీ అధ్యాపకుడు డా. ముంద్రా ఆదినారాయణ జ్ఞాపకార్థం అందజేసిన బహుమతులను లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ అందజేశారు.ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకొని విజ్ఞానవంతులుగా భావిభారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.విజ్ఞానంతోటే విద్యార్థులకు భవిష్యత్ ఉంటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాస అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి జీలకర్ర రామస్వామి, విశ్వనాథ్, అధ్యాపక బంధం విద్యార్థులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: శాస్త్ర సాంకేతికతతో దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన సీవీ.రామన్ స్ఫూర్తితో విద్యార్థులు పరిశోధనల్లో రాణించి నూతన అంశాలను ఆవిష్కరించాలని మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ మల్లయ్య డైరెక్టర్ ఎండి నజీరుద్దీన్లు అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.పాఠశాల విద్యార్థులు సోలార్ వ్యవస్థ పని చేసే విధానం,రాకెట్ వ్యవస్థ,చంద్రయాన్,కూలర్,ఫ్రిడ్జ్, అగ్నిపర్వతాల విస్ఫోటనం లాంటి పలు ప్రయోగాలు చేసి వాటి గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోట వెంకటగోపాల్,సైన్స్ ఉపాధ్యాయులు ఈరోజి,సంధ్య,ఉపాధ్యాయబృందం సురేష్,గోపాల్‌రావు, అంబటి రమేష్,సరిత, స్వప్న,అనిత,సునీత,రాధ,ఉమా పాల్గొన్నారు.

కోటమర్తిలో స్వపరిపాలనా దినోత్సవం

అడ్డగూడూరు: మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే అధికారులుగా ,ఉపాధ్యాయులుగా హెచ్‌ఎంలుగా, కలెక్టర్, డిఇఓ, సీఈవో ,ఎం ఈ ఓ లుగా విధులు నిర్వహిస్తూ అలరించారు. విద్యార్థులు ఉన్నతాధికారులుగా తమ తమ పాత్రలను చక్కగా నిర్వహించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి .వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల నోడల్ ఆఫీసర్ రామచంద్రారెడ్డి , జెడ్ పి హెచ్ ఎస్ కోటమర్తి ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు బోనం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

వలిగొండరూరల్ :మండల పరిధిలోని రెడ్లరేపాక, పహిల్వాన్‌పురం గ్రామాలలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం దేశిరెడ్డి వెంకట్ రెడ్డి విద్యార్థులు పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో వివరించి అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పరీక్ష సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ అధినేత గంప నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నల్లగొండ ఇంచార్జ్ నూనె సుదర్శన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్లరేపాక ప్రధానోపాధ్యాయులు గంగ దారి బిక్షపతి, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, వరమ్మ పహిల్వాన్ పురం ఉపాధ్యాయులు గురు ప్రసాద్, కృష్ణమూర్తి, విమల, అండాలు, సుదర్శన్ పాల్గొన్నారు.